
బిగ్ రిలీఫ్



- విద్యుత్ వినియోగదారులకు ఊరట
- తొలిసారి విద్యుత్ బిల్లుల తగ్గింపు
- వైసీపీ హయాంలో ట్రూఅప్ పేరిట వసూలు
- వాటిని తిరిగి చెల్లింపునకు ప్రభుత్వం శ్రీకారం
- నవంబరు నెల నుంచి లబ్ధి
- వినియోగదారులకు రూ.30 కోట్ల మేర ప్రయోజనం

కల్లూరు, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ట్రూ అప్ పేరిట విద్యుత్ బిల్లుల బాదుడు గురించి వినియోగదారులకు తెలిసిందే. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తొలిసారిగా ట్రూ డౌన్ పేరిట విద్యుత్ బిల్లుల భారం తగ్గింపునకు చర్యలు తీసుకుంది. విద్యుత్ రంగంలో తొలిసారి వినియోగదారులకు ట్రూ అప్ చార్జీల కింద వసూలు చేసిన సొమ్మును తిరిగి చెల్లించాలని విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) నిర్ణయం తీసుకుని అమలుకు శ్రీకారం చుట్టింది. గతనెల 27వ తేదీన ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీచేసింది. దీంతో కర్నూలు జిల్లా వ్యాప్తంగా వినియోగదారులపై రూ.30 కోట్ల మేర ఉపశమనం లభించినట్లయింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ట్రూ అప్ చార్జీలు, ఇంధన సర్దుబాటు పేరుతో కరెంట్ బిల్లు చూస్తే చాలు షాక్ కొట్టే విధంగా చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్యుత్ రంగంపై దృష్టి సారించి తొలిసారిగా ట్రూ డౌన్ చార్జీలు అంటూ వినియోగదారులకు వారు చెల్లించిన నగదును తిరిగి ఇవ్వనుంది. నవంబరు నెల నుంచి తగ్గింపు ప్రయోజనాలు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచబోమని, అవసరమైతే తగ్గిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఈ చర్యలు తీసుకున్నారు.



ఉదాహరణకు..

ఒక వినియోగదారుడు ఏడాది కాలంలో 2,400 యూనిట్లు వినియోగిస్తే అందుకు సంబంధించి రూ.322 లబ్ధి చేకూరుతుంది. 2024 ఏప్రిల్ నెలలో ఒక వినియోగదారుడు 200 యూనిట్లు వినియోగిస్తే అందుకు సంబంధించి ట్రూడౌన్ చార్జీలు కూడా రూ.26.86గా వస్తాయి. ఈ మొత్తాన్ని వచ్చేనెల నవంబరు బిల్లులో సర్దుబాటు చేస్తారు. అలా 2024 మే నెలలో వచ్చిన ట్రూడౌన్ చార్జీలు ఈ ఏడాది డిసెంబరులో సర్దుబాటు చేస్తారు. ఇలా 2026 అక్టోబరు వరకు తిరిగి చెల్లింపు ప్రక్రియ కొనసాగుతుంది.

ట్రూ అప్ అంటే

విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) కరెంట్ కొనుగోలు, పంపిణీకి సంబంధించి అయ్యే ఖర్చును లెక్కించి వినియోగదారుల నుంచి ముందుగానే వసూలు చేస్తాయి. అందుకు సంబంధించి ఈఆర్సీ ఆదేశాల మేరకు ధరలు ఉంటాయి. డిస్కంలకు వాస్తవ ఖర్చు ఎక్కువగా వస్తే దానిని లెక్కించి ట్రూ అప్ చార్జీల రూపంలో వసూలు చేసేందుకు అనుమతి ఉంటుంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇలా అడ్డగోలుగా విద్యుత్‌ను కొనుగోలు చేశారు. దీంతో ట్రూ అప్ చార్జీల భారం వినియోగదారులకు భారమైంది.



ట్రూ డౌన్ అంటే..

విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీ ఆర్సీ) అనుమతి ఇచ్చిన దాని కంటే డిస్కంలకు విద్యుత్ పంపిణీకి, మరమ్మతులకు అయిన ఖర్చు తక్కువగా ఉంటే ఆ మిగులు మొత్తాన్ని వినియోగదారులకు తిరిగి సర్దుబాటు చేస్తారు. దీనినే ట్రూ డౌన్ చార్జీ అంటారు. విద్యుత్ కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవడంతో తొలిసారిగా డిస్కంలు ట్రూడౌన్ చార్జీలను వినియోగదారులకు సర్దుబాటు చేసి ఊరట కల్పిస్తున్నారు.



అమలు ఇలా

జిల్లాలో ఉచిత విద్యుత్ ఇస్తున్న వ్యవసాయ కనెక్షన్లు మినహాయిస్తే... ఇతర కనెక్షన్లు 7,48,909 లక్షలు ఉన్నాయి. వీటి ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 2,290 మిలియన్ యూనిట్ల వినియోగం జరిగింది. విద్యుత్ కొనుగోళ్లు, సరఫరా, పంపిణీ నష్టాలు, ఇతర వ్యయాలు కలిపి ఎఫ్‌పీపీసీఏ కింద ట్రూ అప్ పేరిట యూనిట్‌కు 40 పైసలు చొప్పున అదనంగా వసూలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గతేడాది జరిగిన విద్యుత్ కొనుగోళ్లు, వాస్తవ లెక్కలపై సమీక్షించిన కూటమి ప్రభుత్వం అదనంగా వసూలు చేసిన మొత్తంలో కొంత వినియోగదారులకు తిరిగి ఇవ్వాలని నిర్ణయించింది. 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు జరిగిన విద్యుత్ వినియోగం ఆధారంగా యూనిట్‌కు 13 పైసల చొప్పున తగ్గించనున్నారు. నవంబరు నుంచి ఏడాది పాటు (అక్టోబరు 2026 వరకు) బిల్లులు తగ్గించి ఇవ్వనున్నారు. ట్రూ డౌన్ ద్వారా జిల్లాలోని వినియోగదారులకు రూ.30 కోట్ల మేర లబ్ధి చేకూరుతుందని విద్యుత్‌శాఖ అధికారులు వెల్లడించారు.

జిల్లాలోని సర్వీసుల వివరాలు

గృహ అవసరాలు	6.54 లక్షలు
కమర్షియల్	79 వేలు
ఇండస్ట్రీస్	3,012
హెచ్‌టీ	457
ఇతరాలు	12,440

నేటి నుంచి ఆరోగ్యశ్రీ సేవలు బంద్



ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్‌కు సమ్మె నోటీసు ఇస్తున్న ఆశా ప్రతినిధులు

కర్నూలు హాస్పిటల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నుంచి ఎన్టీఆర్ వైద్యసేవలు నిలిచిపోనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ వైద్యసేవలు నిలిపివేస్తున్నట్లు ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (ఆశా) సీఈవోకు సమ్మె నోటీసు ఇచ్చింది. గురువారం రాత్రి కర్నూలు జిల్లా ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ భాస్కర్ రెడ్డికి జిల్లా ఆశా ప్రతినిధులు బీజీ రాహుల్, కిమ్స్ హాస్పిటల్ సీఈవో సునీల్ సేపూరి, జెమ్‌కేర్ కామినేని హాస్పిటల్ సీఈవో ఎస్‌వీ చంద్రశేఖర్ సమ్మె నోటీసు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నెట్‌వర్క్ ఆసుపత్రులకు ఇప్పటి వరకు ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు నుంచి రావాల్సిన బకాయిలు రూ.2,700 కోట్లు ఉన్నాయన్నారు. బకాయిల విడుదల కోసం ప్రభుత్వానికి ఎన్నిసార్లు కోరినా విడుదల చేయలేదన్నారు. అందుకే పదో తేదీ నుంచి ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద వైద్యసేవలను నిలిపివేయాలని నెట్‌వర్క్ ఆసుపత్రులు నిర్ణయించాయన్నారు.

భారీగా పత్తి దిగుబడులు



ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు భారీగా వచ్చిన పత్తి

ఆదోని అగ్రికల్చర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ తెల్ల బంగారంతో కళకళలాడింది. రైతులు గురువారం పత్తి దిగుబడులను భారీగా మార్కెట్ యార్డుకి తీసుకొచ్చారు. 13,210 క్వింటాళ్ల పత్తిని రైతులు తెచ్చిన పత్తి దిగుబడులతో ఎటువైపు చూసినా ప్లాట్‌ఫారాలన్నీ పత్తితో కనిపించాయి. ధర స్వల్పంగా పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. 13,210 క్వింటాళ్ల పత్తి విక్రయానికి రాగా వాటి కనిష్ఠ ధర రూ.3,960, మధ్యస్థంగా రూ.7,399, గరిష్ఠంగా రూ.7,669 చొప్పున పలికింది.

సమన్వయంతో పని చేయండి

ప్రధాని పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ సిరి



మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే

ఓర్వకల్లు/ కర్నూలు క్రైం, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ సిరి జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ నెల 16న ప్రధాన మంత్రి పర్యటన సందర్భంగా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి గురువారం ఆమె అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిరి మాట్లాడుతూ ప్రధాని పార్కింగ్ ప్రదేశంలో నన్నూరు టోల్‌గేట్ వద్ద కూడా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలన్నారు. డివైడర్ల వద్ద ప్లాంటేషన్ బాగా చేయించాలన్నారు. అనంతరం కలెక్టర్ సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎమ్మెల్యే గౌరు చరిత, నందికొట్కూరు ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి తదితరులు సభాస్థలి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నవ్య, ఏపీ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ రామరాజు, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ మహేశ్వరరెడ్డి, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, ఓర్వకల్లు టీడీపీ నాయకులు విశ్వేశ్వరరెడ్డి, నాగేశ్వరరెడ్డి, ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం డ్యాం నీటిమట్టం 884 అడుగులు



శ్రీశైలం, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): శ్రీశైలం రిజర్వాయర్‌లో నీటిమట్టం గురువారం సాయంత్రం 6 గంటల సమయానికి 884 అడుగులుగా ఉంది. నీటినిల్వ సామర్థ్యం 213 టీఎంసీలుగా నమోదు అయింది. ఎగువ జూరాల స్పిల్‌వే నుంచి 35,825 క్యూసెక్కుల నీరు, విద్యుదుత్పత్తి అనంతరం 44,021, సుంకేసుల నుంచి 2,264, హంద్రీ నుంచి 250 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. శ్రీశైలం విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి తరువాత 66,068 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేశారు. శ్రీశైలం డ్యాం గేట్లను బుధవారం నుంచి మూసివేశారు.

ప్రధాని పర్యటనకు 41 మంది ఐపీఎస్ అధికారులు

కర్నూలు క్రైం, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు 41 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం నియమించింది. నలుగురు డీఐజీలు, 37మంది ఎస్పీ స్థాయి అధికారులు ఈ బందోబస్తును పర్యవేక్షిస్తారు. డీఐజీలు ఫక్కీరప్ప, గోపినాథ్ జెట్టి, సెంథిల్ కుమార్, సీతారాం ఆధ్వర్యంలో 31 మంది ఎస్పీలు, ఎస్పీ స్థాయి అధికారులు బందోబస్తును పర్యవేక్షిస్తారు. ఎయిర్‌పోర్టు, శ్రీశైలం, బహిరంగ సభ జరిగే ప్రదేశాలు తదితర ప్రాంతాల్లో ఐపీఎస్ అధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక నిఘా ఉంటుంది.

చింతకుంట చిన్నబోయింది

- 200 కుటుంబాలు కోసిగి నుంచి తెలంగాణకు వలసలు
- ఎటుచూసినా ఇళ్లకు తాళాలు

7

వైసీపీవి నీచ రాజకీయాలు

- అంబేడ్కర్ విగ్రహానికి మంత్రి టీజీ క్షీరాభిషేకం



అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న మంత్రి టీజీ భరత్

కర్నూలు అర్బన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నీచ రాజకీయాలకు పాల్పడుతుంటే, ఆ పార్టీ నాయకులు చిల్లర పనులు చేస్తున్నారని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ చేస్తున్న వ్యవహారాలను రాష్ట్ర ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారన్నారు. గురువారం కర్నూలు నగరంలోని పాతబస్టాండ్ సమీంలోని అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో అంబేడ్కర్ విగ్రహాన్ని వైసీపీ నాయకులు ధ్వంసం చేయడం శోచనీయమన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఎందరికో స్ఫూర్తిగా నిలిచారన్నారు. రాష్ట్రంలో వైసీపీ నేతలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు సంజీవలక్ష్మి, పోతురాజు రవికుమార్, ధరూర్ జేమ్స్, జనసేన అర్షద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వైసీపీ కుట్రలు

టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి

కర్నూలు అర్బన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం, కులాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి ఆరోపించారు. గురువారం పాత బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరితో కలసి తిక్కారెడ్డి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో అంబేడ్కర్ విగ్రహాన్ని వైసీపీ నాయకులు ధ్వంసం చేసి దళితులను అవమానించారన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేసి ఆ కుట్రను టీడీపీపై వేసేందుకు కుట్ర చేశారన్నారు. అంబేడ్కర్ విగ్రహంపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు హనుమంతరావు చౌదరి, సత్రం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ నాయకులు

ఒకే భవనం.. మూడు కాలేజీలు

- ఉన్నత విద్యాశాఖ కళ్లకు సీడీసీ గంతలు
- అనుమతులపై దుమారం
- విద్యను వ్యాపారంగా మార్చిన యాజమాన్యాలు
- సీట్లు రాక అయోమయంలో విద్యార్థులు

జిల్లాలో బీఈడీ కళాశాలల తీరు చర్చనీయాంశమైంది. ఒకే భవనంలో మూడు కళాశాలలను ఆ కాలేజీ యాజమాన్యం నిర్వహిస్తోంది. 2025-26 విద్యా సంవత్సరానికి బీఈడీ అడ్మిషన్ల ప్రక్రియ ఇప్పటికే వంద శాతం ముగిసింది. ఉమ్మడి జిల్లాలో 49 బీఈడీ కళాశాలలున్నా వీటిలో ఇతర రాష్ట్రాల విద్యార్థులతో భర్తీ చేస్తున్నారు. స్థానిక విద్యార్థులకు అడ్మిషన్లు లేవని యాజమాన్యాలు చెబుతున్నాయి. ఉన్నత విద్యా మండలి అనుమతి ఉందని, తాము ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని పేర్కొంటున్నాయి. విద్యార్థుల తరపున పోరాటం చేయాల్సిన విద్యార్థి సంఘాలు సైతం వారితో కుమ్మక్కు కావడం బాధాకరం.



ఒకే భవనంలో 3 కళాశాలలు నడుస్తున్న భవనము

కర్నూలు అర్బన్, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): బీఈడీ కళాశాల యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. కర్నూలు నగరం క్రిష్ణానగర్‌లో ఒకే భవనంలో రెండు బీఈడీ, ఒక ఫార్మా కాలేజీకి అనుమతులివ్వడం చర్చనీయాంశమైంది. రాయలసీమ యూనివర్సిటీలోని సీడీసీ(కాలేజీ డెవలప్‌మెంట్ కౌన్సిల్) సొంత భవనాలు, అద్దె భవనాలను పరిశీలించకుండా గుడ్డిగా మంజూరు చేశాయి. ఉన్నత విద్యాశాఖ కళ్లకు గంతలు కట్టి కొందరు ప్రొఫెసర్లు దందాకు తెరలేపారని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నా యి. జిల్లా కేంద్రంలోనే పరిస్థితి ఇలా ఉంటే ఇక పట్టణాలు, ఇతర ప్రాంతాల్లో ఎన్ని కళాశాలలకు అనుమతులిచ్చి ఉంటారనే దానిపై చర్చ సాగుతోంది. ఒకే భవనంలో ఓ కళాశాలకు ఓ ప్రొఫెసర్ బంధువు కావడం.. మరో బీఈడీ కళాశాల పంచలింగాల గ్రామంలో ఉండాల్సిన కళాశాలను ఈ భవనంలో ఉన్నట్లు చూపించి గడిచిన 3వ తేదీన వర్సిటీ సీడీసీ విభాగం అనుమతులివ్వడం దుమారం రేపుతోంది.

అడ్మిషన్లు లేవంటూ..

ఇంకా రెండు కౌన్సెలింగ్‌లు ఉన్నా ఇప్పటికే ఇక్కడ అడ్మిషన్లు లేవంటూ కౌన్సెలింగ్‌లో విద్యార్థులకు యాజమాన్యాలు సూచిస్తున్నాయి. ఒరిస్సా, బిహార్, నాగాలాండ్, త్రిపుర, మిజోరం విద్యార్థులతో నిండిపోయాయని బహిరంగంగానే చెబుతున్నారు. ఉన్నత విద్యామండలి నుంచి తాము అనుమతులు పొందామని, వర్సిటీ అధికారుల ప్రమేయం ఇందులో ఏమి లేదని పేర్కొంటున్నాయి. తాము ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని, విద్యార్థి సంఘాలు సహకరించాలంటూ వారితో చర్చలు జరిపి దందాకు తెరలేపారని కొందరు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టర్ అయినా న్యాయం చేయాలని

ఉమ్మడి జిల్లాలో బీఈడీలో చేరేందుకు ఎందరో విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. సీటు రాకపోయే సరికి ఆయోమయంలో పడ్డారు. విద్యార్థుల తరపున పోరాడాల్సిన విద్యార్థి సంఘాలు కూడా కళాశాలల యాజమాన్యాలతో కుమ్మకై తమఆశలపై నీళ్లు చల్లుతున్నాయి. కలెక్టర్ జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

బిల్డింగ్‌లు లేని కాలేజీలకు అనుమతులు?

జిల్లాలో వెంకటరత్నం, పంచలింగాలలోని బాలాజీ బీఈడీ కళాశాలలు, శివ సాయి క్రిష్ణ నందికొట్కూరు, గాయత్రి, శ్రీ సుధ కాలేజీలు డోన్, నాయక్ కాలేజీ దూపాడు, వరప్రసాద్ కాలేజీ పంచలింగాల, నందికొట్కూరులోని షిరిడీ సాయిబాబా కాలేజీలకు సొంత భవనాలు లేకున్నా అనుమతులు ఎలా ఇస్తారంటూ విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు.



రాయలసీమ యూనివర్శిటీ

సంబంధం లేని ప్రశ్నలు వేసి..

మొదటి కౌన్సెలింగ్‌లో సంబంధం లేని ప్రశ్నలు వేసి సీటు రాకుండా చేశారు. విద్యార్థి సంఘాల దృష్టికి తీసుకెళ్తే ఇంకా రెండు కౌన్సెలింగ్‌లు ఉన్నాయి కదా వేచి చూడండంటూ సలహాలు ఇచ్చారు.

- సవిత, విద్యార్థిని



ఫైల్ నాటేబుల్‌కు రాలేదు

ఒకే భవనంలో రెండు బీఈడీ కళాశాలలకు అనుమతులు ఇచ్చారా? ఈ ఫైల్ నా టేబుల్‌కు రాలేదు. వస్తే పరిశీలిస్తా. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురండి. న్యాయం చేసేందుకు కృషి చేస్తా.

- విజయకుమార్ నాయుడు, రిజిస్ట్రార్, ఆర్‌యూ

స్వర్ణ స్వప్నం సాకారం



జియో మైసూరు కంపెనీ

ఎన్నో ఏళ్ల నుంచి బంగారు వెలికి తీత పనులు సాకారం చేసుకునేందుకు ఎన్నో కంపెనీలు పోటీ పడ్డాయి. జియో మైసూరు కంపెనీ నెల రోజుల్లో బంగారు ఉత్పత్తి పనులను ప్రారంభిం చేందుకు సన్నద్ధమవుతుంది. ఏటా 500కేజీల బంగారం వెలికితీసేందుకు సిద్ధమైంది. కర్నూలు జిల్లాలోని తుగ్గలి మండలంలోని జొన్నగిరి, ఎర్రగుడి, పగి డిరాయి గ్రామ పంచాయతీల పరిధిలో భారతదేశపు తొలి ప్రైవేటు బంగారు గని పూర్తిస్థాయి ఉత్పత్తి ప్రారంభించ డానికి ఏర్పాట్లు పూర్తిచేసింది. ఈనెలా ఖరులో గానీ, నవంబరు మొదటి వారంలో పనులు ప్రారంభిస్తున్నట్లు కంపెనీ యాజమాన్యం చెబుతోంది.

తుగ్గలి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): నలభై ఏళ్ల బంగారు కల నెల రోజుల్లో సాకారం కానుంది. దేశంలోనే తొలి ప్రైవేటు బంగారు వెలికితీత కంపెనీగా జియో మైసూరు కంపెనీ వెలుగొందుతుంది. బంగారు నిక్షేపాల వెలికితీత కోసం ఈకంపెనీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు పూర్తయ్యాయి. బంగారు ఉత్పత్తిని ప్రారంభించేందుకు సిద్ధం గా ఉంది. త్వరలో ఇక్కడ అట్టహాసంగా బంగారు నిక్షేపాల వెలికితీత పనులు చేపట్టనున్నారు. ప్రభుత్వం అందించే చట్టబద్ధమైన అనుమతులతో ఏటా 500 కిలోల బంగారు ఉత్పత్తికి మిషనరీలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఏటా వేయి కిలోల బంగారు వెలికితీతకు అనుమతులు పొందామన్నారు. కంపెనీ బంగారు వెలికితీతలో 1.5టన్నుల మట్టికి ఒక గ్రాము బంగారం వస్తుందని, ఇలా రోజుకు దాదాపు 1.3గ్రాముల బంగారం వెలికితీయనున్నారు.

- ఏటా 500 కేజీల బంగారు వెలికితీత
- జియో మైసూర్ తొలి ప్రైవేటు బంగారు వెలికితీత కంపెనీ
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులు
- పర్యావరణ పరిరక్షణకు చర్యలు
- ఉద్యోగాల్లో స్థానికులకే ప్రాధాన్యం
- ఈనెలాఖరులో పూర్తిస్థాయిలో ఉత్పత్తి

వేల మొక్కలు నాటారు

జియో మైసూరు గోల్డ్ కంపెనీ ఆధ్వర్యంలో జొన్నగిరి, పగిడిరాయి, బొండ్లవానిపల్లె, జి.ఎర్రగుడి, చెన్నంపల్లి, పగిడిరాయి కొత్తూరు తదితర గ్రామాల్లో విద్య, వైద్యంతో పాటు గ్రామాల్లోని అన్ని సమస్యలను పరిష్కరించనున్నారు. అలాగే కంపెనీ చుట్టూ పర్యావరణ పరిరక్షణ కోసం వేల మొక్కలు నాటారు. బంగారు నిక్షేపాల్లో గోల్డ్ డోలేబార్ అనే నిక్షేపం లభిస్తుంది. ఆ ముడి పదార్థాన్ని కంపెనీ ప్రాజెక్టు లోనే రీఫైనరీ చేసి ప్యూర్ గోల్డ్‌గా మారుస్తారు.



కంపెనీ ఆవరణంలో ఉన్న పచ్చదనం



జియో మైసూరు కంపెనీ ఫ్యాక్టరీ

సుమారు 600 మందికి..

జియో మైసూరు కంపెనీ ప్రాజెక్టులో ఆంధ్రప్రదేశ్ నుంచి 600మంది ఉద్యోగులను పనుల్లో తీసుకున్నారు. స్థానికులకే 80శాతానికి పైగా ఉద్యోగాలు ఇస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది. బంగారు నిక్షేపాల వెలికితీత కోసం, ఓపెన్ కాస్ట్ మైనింగ్ చేయడం కోసం దాదాపు 597హెక్టార్లను లీజుకు తీసుకుని, 283ఎకరాలు కొనుగోలు చేసి తూర్పు వైపున ఓపెన్ కాస్ట్ మైనింగ్ మొదటగా ప్రారంభించి బంగారు వెలికితీత పనులు చేపట్టనున్నారు.

దేశ ప్రగతి కోసమే..



దేశ ప్రగతి కోసం జియో మైసూరు కంపెనీ ఏర్పాటు చేశాం. బంగారు నిక్షేపాల వెలికితీతతో దేశ ఆర్థిక వ్యవస్థ సమతుల్యం అవుతుంది. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న బంగారు శాతాన్ని కొంతవరకు తగ్గించొచ్చు. దేశంలోనే తొలి ప్రైవేటు బంగారు వెలికితీత కంపెనీ. ప్రాజెక్టును ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాం. సహకరించిన స్థానికులకు, రైతులకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతగా ఉంటాం.

● బి.ప్రభాకరన్, ప్రధాన వాటాదారుడు, జియో మైసూరు కంపెనీ



ఓపెన్ మైనింగ్ చేస్తున్న దృశ్యం



రేపు జిల్లా స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలు

కర్నూలు స్పోర్ట్స్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలను శనివారం నిర్వహిస్తున్నట్లు రోలర్ స్కేటింగ్ సంఘం జిల్లా కార్యదర్శి అబూబకర్, సీఈవో పి.సునీల్‌కుమార్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. కర్నూలు, నంద్యాల జిల్లాలోని ఆసక్తిగల స్కేటింగ్ క్రీడాకారులు రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆర్ఎస్ఎఫ్ఐ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకున్న క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలు బీ.క్యాంపు సమీపంలోని ఖానా ఖజానా రోడ్డులో శనివారం ఉదయం 8 గంటలకు రోడ్ రేసులతో ప్రారంభమవుతాయన్నారు. ఇక్కడ ఎంపికైన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

లోక్‌అదాలత్‌తో తక్షణ న్యాయ సహాయం

- లీగల్ సర్వీసెస్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి
- జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ధి



ప్రసంగిస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ధి

కర్నూలు లీగల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): కక్షిదారులు సత్వర న్యాయం కోసం లోక్ అదాలత్‌ను ఆశ్రయిస్తే తక్షణమే న్యాయ సహాయాన్ని అందిస్తామని జిల్లా ప్రధాన న్యాయాధికారి కబర్ధి అన్నారు. స్థానిక న్యాయ సేవాసదన్ భవన్‌లో గురువారం పారా లీగల్ వలంటీర్లకు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుంటే వాటిపై అపీల్‌కు కూడా వీలులేదని, చెల్లించిన కోర్టు ఫీజును తిరిగి వాపసు ఇస్తార న్నారు. లీగల్ సర్వీసెస్ సేవల గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు పారా లీగల్ వలంటీర్లు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్లకు బాల్య వివాహాల నిరోధక చట్టం, వరకట్న నిరోధక చట్టం, కార్మిక సంక్షేమ చట్టాలతో పాటు పలు చట్టాలపై ఆయన అవగాహన కల్పించారు. శాశ్వత లోక్‌అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ మాట్లాడుతూ శాశ్వత లోక్ అదాలత్ ప్రజలకు అందించే ప్రతిసేవలపై పారా లీగల్ వలంటీర్లు అవగాహన కల్పించుకోవాలని కోరారు. ఈ ఏడాది శాశ్వత లోక్‌అదాలత్‌లో 121 కేసులు దాఖలయ్యాయని, వాటిలో 56 కేసులను సత్వరంగా పరిష్కరించి కక్షిదారులకు ఉచితంగా న్యాయ సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, పలువురు పారా లీగల్ వలంటీర్లు, న్యాయవాదులు పాల్గొన్నారు.

మార్కెట్ మాయ..!

- యార్డులో కిలో ఉల్లి రూ.2
- బహిరంగ మార్కెట్‌లో రూ.20



రైతులు మార్కెట్ యార్డుకు తెచ్చిన ఉల్లి బస్తాలు

కర్నూలు అగ్రికల్చర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మార్కెట్ యార్డులో గురువారం రైతులు తెచ్చిన ఉల్లి క్వింటా కనిష్ఠ ధర కేవలం రూ.218 మాత్రమే దక్కింది. గరిష్ఠంగా రూ.1,181, సగటున రూ.585 దక్కింది. రైతులు గ్రామాల్లోనే ఉల్లిని గ్రేడింగ్ చేసి అమ్మకానికి తెచ్చినప్పటికీ ధర పడిపోవడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ లెక్కన ఉల్లి కిలో రూ.2గా మాత్రమే అమ్మ కాలు జరిగాయి. గురువారం కర్నూలు మార్కెట్ యార్డుకు రైతులు 2,156 క్వింటాళ్ల ఉల్లిని అమ్మకానికి తెచ్చారు. ఇదే సమయంలో బహిరంగ మార్కెట్‌లో రిటైల్ వ్యాపారులు కిలో ఉల్లిని రూ.20కిపైగా అమ్మడంతో వినియోగదారులు లబోదిబో మంటున్నారు. రైతుల నుంచి కేవలం రూ.2లకే కొనుగోలుచేసి బయటి మార్కెట్‌లో రూ.20 నుంచి రూ.30లకు విక్రయించడం గమనార్హం. కర్నూలు మార్కెట్ కమిటీ అధికారులు రైతులు తెచ్చిన ఉల్లికి సరైన పర్యవేక్షణ చేసి గిట్టుబాటు ధర అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



కర్నూలు జేసీగా నూరుల్

- 24 ఏళ్లకే ఐఏఎస్‌గా ఎంపిక
- ఏపీ గిడ్డంగుల సంస్థ వైస్ చైర్‌పర్సన్‌గా జేసీ నవ్య బదిలీ
- శ్రీసత్యసాయి జేసీగా ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



నూరుల్ క్వామర్

కర్నూలు, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ)గా నూరుల్ క్వామర్ (ఐఏఎస్-2020)ను నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ఆర్థిక శాఖ డిప్యూటీ సెక్రెటరీగా పని చేస్తున్న ఈయనను జేసీగా బదిలీ చేశారు. 24 ఏళ్లలోనే ఐఏఎస్‌గా ఎంపికైన నూరుల్ ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్‌గా కర్నూలు జిల్లా నుంచే సివిల్ సర్వీస్ ఉద్యోగ ప్రస్థానం ప్రస్థానం మొదలు పెట్టారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన తనకు చిన్నవయసులోనే గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని ఆంధ్రజ్యోతికి వివరించారు.

బిహార్ రాష్ట్రానికి చెందిన నూరుల్ క్వామర్ ఓ సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. తండ్రి అబిద్‌హుసేన్ వ్యవసాయం చేస్తూ పిల్లలను ఉన్నతంగా చదించాలని సంకల్పించారు. కన్నవాళ్ల ఆశయాలను అనుగుణంగా చదువుల్లో రాణించి అతి చిన్నవయసులోనే సివిల్ సర్వీసెస్ పరీక్షలు రాసి ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. ప్రభుత్వ బడిలో ప్రాథమిక విద్యాభ్యాసం సాగించారు. డిగ్రీ విద్యాభ్యాసం అనంతరం ఆయన బ్యాంకు ఉద్యోగిగా ఎంపికయ్యారు. ర్వాత 2019లో సివిల్ సర్వీసెస్ పరీక్షలు రాసి తొలి ప్రయత్నంలోనే ఆలిండియా స్థాయిలో 252వ ర్యాంకు సాధించారు. అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ)గా నూరుల్ క్వామర్ 2020లో కర్నూలు జిల్లా నుంచే ప్రస్థానం మొదలు పెట్టారు. ట్రైనీ కలెక్టర్‌గా ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు 11 నెలలు పని చేశారు. శిక్షణ అనంతరం ఆయన కేంద్ర ప్రభుత్వం అసిస్టెంట్ సెక్రెటరీగా పని చేశారు. ఆ తరువాత పార్వతీపురం, టెక్కలి సబ్ కలెక్టర్‌గా విధులు నిర్వర్తించారు. 2024 జూలైలో రాష్ట్ర ఆర్థిక శాఖ డిప్యూటీ సెక్రెటరీగా విధులు నిర్వరిస్తున్నారు. ఐఏఎస్‌గా ప్రస్థానం మొదలు పెట్టిన కర్నూలు జిల్లాకే జాయింట్ కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో పలు అంశాలను ఆయన ఆంధ్రజ్యోతితో పంచుకున్నారు. 'ఐఏఎస్‌గా ఎంపికై ఏపీకి వచ్చాక ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్‌గా కర్నూలు జిల్లాకే వచ్చాను. ఈ ప్రాంతం కొత్త కావడంతో మొదట్లో కొంత ఇబ్బంది అనిపించినా, తర్వాత జిల్లా అంతటా విస్తృతంగా తిరిగాను. ప్రతి కార్యక్రమంలో పాల్గొనడం వల్ల జిల్లాపై సంపూర్ణ అవగాహన వచ్చింది. ఆర్థిక శాఖలో డిప్యూటీ సెక్రెటరీగా పని చేస్తున్న నన్ను ఈ జిల్లా జేసీగా ప్రభుత్వం నియమించింది. ఒకటి రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరిస్తాను. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు అర్హులపై ప్రజలకు అందించడమే నా ప్రథమ కర్తవ్యం. అదే క్రమంలో కీలకమైన సివిల్ సప్లయ్, భూ సమస్యలు, భూ రికార్డులపై ప్రత్యేక దృష్టి సారిస్తా. జేసీగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రధాని, సీఎం, డిప్యూటీ సీఎంలు పాల్గొనే పర్యటన ఏర్పాట్లలో భాగస్వామ్యం కావడం అరుదుగా వచ్చే అవకాశం. చాలా సంతోషంగా ఉంది' అని అన్నారు.

జేసీ, ఆదోని సబ్ కలెక్టర్ బదిలీ





కర్నూలు జిల్లా జేసీ బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. జాయింట్ కలెక్టర్ బి.నవ్య గత ఏడాది ఆగస్టు 14న బాధ్యతలు చేపట్టారు. ఆమెను ఏపీ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ వైస్ చైర్‌పర్సన్, ఎండీగా ప్రభుత్వం నియమించింది. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ 2024 సెప్టెంబరు 3న బాధ్యతలు చేపట్టారు. ఆయనను శ్రీసత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ)గా ప్రభుత్వం బదిలీ చేసింది. ప్రస్తుతం ఆయన ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లలో భాగంగా సభా ప్రాంగణం ఏర్పాట్లు బాధ్యతలు చూస్తున్నారు. కలెక్టర్ డాక్టర్ సిరి ఆయన్ను రిలీవ్ చేస్తారా..? ప్రధాని పర్యటన తరువాత రిలీవ్ చేస్తారా..? అన్నది తెలియాల్సి ఉంది.

ఏపీజీఈఏ నర్సెస్ విభాగం రాష్ట్ర చైర్‌పర్సన్‌గా మంజులదేవి



నర్సెస్ విభాగం రాష్ట్ర చైర్ పర్సన్ మంజులదేవిని అభినందిస్తున్న సూర్యనారాయణ

కర్నూలు హాస్పిటల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) నర్సెస్ విభాగం రాష్ట్ర చైర్‌పర్సన్‌గా కర్నూలు జీజీహెచ్‌కు స్టాఫ్ నర్సు డాక్టర్ మంజులదేవి నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం విజయవాడలో జరిగిన ఏపీజీఈఏ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేఆర్.సూర్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ రమేష్ కుమార్ ఈ విషయాన్ని ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర చైర్ పర్సన్ మంజులదేవి మాట్లాడుతూ నర్సుల విభాగాన్ని మరింత బలోపేతం చేయడం వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం అవసరమన్నారు. రాష్ట్రంలోని నర్సింగ్ సిబ్బంది సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు.

ప్రధాని పర్యటనను జయప్రదం చేయండి

పాణ్యం, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): భారత ప్రధాని మోదీ పాణ్యం నియోజకవర్గంలోని నన్నూరు సభకు ఈనెల 16 వతేదీన వస్తున్న సం దర్భంగా సభను విజ యవంతం చేయాలని పా ణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత పిలుపునిచ్చారు. గురువారం నంద్యాలలోని హృదయ ఇన్ హోటల్ బ్యాంకెట్ హాల్‌లో నిర్వహించిన సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమానికి ఆమెతో పాటు నందికొట్కూరు నియోజకవర్గ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి, పాణ్యం, గడివేముల మండలాల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఏపీ స్టేట్ అగ్రికల్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ వడ్డు లక్ష్మీదేవి, పాణ్యం మండల కన్వీనర్ గణపం జయరామిరెడ్డి, గడివేముల మండల అధ్యక్షులు దేశం నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ వంగాల శ్రీనివాసరెడ్డి, పాణ్యం మండల జనసేన నాయకులు జగదీశ్‌బాబు, కూటమి పార్టీలనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యం.. మహా భాగ్యం

- ఒత్తిడే అనర్థాలకు కారణం
- నేడు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం



మనిషి ఎప్పుడూ ఉత్సాహంగా ఉండాలంటే మనస్సు ప్రశాంతంగా ఉండాలి. ప్రస్తుతం మనిషి యాంత్రిక జీవితాన్ని గడుపుతున్నారు. నిద్ర లేచింది మొదలు పడుకునే వరకు యంత్రంలా పనిచేస్తున్నాడు. దీంతో ఒత్తిడికి లోనవుతున్నారు. కొందరు ఈ ఒత్తిడి కారణంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రపంచ వ్యాప్తంగా అక్టోబరు 10వ తేదీన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం నిర్వహిస్తున్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది 'వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ మెంటల్ హెల్త్ విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో మానసిక సేవల లభ్యత అన్న నినాదాన్ని ఇచ్చింది. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' కథనం..

కర్నూలు హాస్పిటల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): మానసిక ఆరోగ్యం అనేది మహాభాగ్యం. ఒత్తిడిని జయిస్తే మానవుడు ప్రశాంతంగా జీవించొచ్చు. మనిషి శారీరక ఆరోగ్యం బాగుండాలంటే ఇచ్చితంగా మానసిక ఆరోగ్యం బాగుండాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మానసిక ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఉంది.

యువత, విద్యార్థుల్లో మానసిక ఆరోగ్య సమస్యలు పెరగడానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ సోషల్ మీడియా వ్యసనం ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

మానసిక ఆరోగ్యంపై ప్రభావం:

సోషల్ మీడియా మన జీవితాల్లో అంతర్భాగంగా మారింది. రోజుకు మూడు గంటల కన్నా ఎక్కువగా ఉపయోగించడంతో ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు తలెత్తుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



హెచ్చరిక సంకేతాలు

మునుపటి కన్నా తక్కువగా లేదా ఎక్కువగా తినడం. సరిగా నిద్ర పోకపోవడం. ఉత్సాహం తగ్గడం, నీరసం, బద్ధకం. నలుగురితో కలవకుండా ఒంటరిగా ఉండటం. తనతో తాను మాట్లాడుకోవడం. కుటుంబ సభ్యులు, స్నేహితుల మీద అకారణంగా అరవడం, కోపగించడం, ఇంట్లో, ఆఫీసులో రోజువారి పనులు చేయలేకపోవడం.

ప్రతి రోజూ 100 నుంచి 120 మంది..


కర్నూలు జీజీహెచ్‌లోని మానసిక ఆరోగ్య విభాగానికి ప్రతిరోజూ 100 నుంచి 120 మంది ఓపీకి రోగులు వస్తుంటారు. ఇందులో 3నుంచి 5మంది అడ్మిషన్ పొందుతుంటారు. మానసిక ఆరోగ్య విభాగానికి 30 పడకలతో కూడిన ప్రత్యేక విభాగం ఉంది. ఇందులో డీఅడిక్షన్ సెంటర్ కూడా ఉంది. ఉమ్మడి జిల్లాలో కర్నూలు జీజీహెచ్, నంద్యాల జీజీహెచ్, శాంతిరాం విశ్వభారతి మెడికల్ కాలేజీతో పాటు ప్రైవేటులో మానసిక వైద్య నిపుణులు 35 మంది దాకా ఉన్నారు.

సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలి



20 ఏళ్లలోపు పిల్లలను సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలి. ఒకవేళ అవసరమైతే తల్లిదండ్రుల పర్యవేక్షణలో సెల్‌ఫోన్‌ను చూడాలి. ఇటీవల కాలంలో యువత బెట్టింగ్, డ్రగ్స్ వంటి విపత్తును ఎదుర్కొంటుంది.

● డా.హరిప్రసాద్, కంచర్ల, న్యూరో సైక్రియాటిస్టు, సంఘమిత్ర క్లినిక్, కర్నూలు



లైఫ్ స్కిల్స్ నేర్చుకోవాలి



విద్యార్థులు లైఫ్ స్కిల్స్‌ను నేర్చుకోవాలి. దీంతో ఒత్తిడి, ఆందోళన డిప్రెషన్‌ను జయించొచ్చు. లైఫ్ స్కిల్స్ లేకపోతే అలాంటి విద్యార్థులు ఒత్తిడికి గురై ఇటీవల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. యువత టీవీ ల్యాప్ టాప్, సెల్‌ఫోన్లుకు బానిసలుగా మారుతున్నారు.

● డా.ఎన్.నాగేశ్వరరావు, ప్రొఫెసర్ అండ్ హెచ్‌వోడీ, మానసిక ఆరోగ్య విభాగం, జీజీహెచ్, కర్నూలు

మానసిక జబ్బులను గుర్తించాలి



విపత్తులు, అత్యవసర పరిస్థితులలో మానసిక జబ్బులను (మెంటల్ ఫస్ట్ ఎయిడ్) ముందుగానే గుర్తించి వైద్యులతో చికిత్స చేయించుకోవాలి. తీవ్ర ఒత్తిడితో కొందరు వ్యసనాలకు బానిసలు కావడం.. మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడుతుంటారు.

● డా.కే.నాగిరెడ్డి, మానసిక వ్యాధుల నిపుణులు, ఆశా కిరణ్ మైండ్‌కేర్, కర్నూలు

నిందితుల అరెస్టు

కర్నూలు క్రైం, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాజ్‌విహార్ సర్కిల్‌లో సుబ్రహ్మణ్యం అనే వృద్ధుడిపై దాడి చేసి డబ్బులు లాకెళ్లిన ఘటనలో నలుగురు నిందితులను అరెస్టు చేశారు. మూడు రోజుల క్రితం ఆత్మకూరు చెందిన సుబ్రహ్మణ్యం కర్నూలులో ఉన్న తమ బంధువుల పెళ్లికి హాజరయ్యారు. తిరిగి వెళ్లేందుకు రాజ్‌విహార్‌లో ఉన్న బస్టాండుకు చేరుకున్నారు. అక్కడే ఉన్న బంగారుపేటకు చెందిన శాంత, ప్రసాద్, రవి, సంధ్యలు ఆ వృద్ధుడిపై దాడి చేసి నగదును లాక్కెళ్లారు. బాధితునికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

కర్నూలు క్రైం, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలో హైదరాబాదు జాతీయ రహదారిలో తుంగభద్ర నది వంతెనపైన గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఆ వ్యక్తి నడుచుకుంటూ వెళ్తుండగా.. గురువారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో వెనుక నుంచి ఓ వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. మృతుడి వయస్సు 30-35 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. మృతుని శరీరంపై పాచి కలర్ షర్టు, పంచ ఉంది. ఆచూకీ తెలిసిన వారు 9121101063కు ఫోన్ చేయాలని పోలీసులు తెలిపారు.

యూనివర్సిటీలకు మెమోలు జారీ

కర్నూలు అర్బన్, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): జిల్లాలో మూడు యూనివర్సిటీలకు సంబంధించిన వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలపై సంజాయిషీ కోరుతూ ఆయా యూనివర్సిటీలకు కలెక్టర్ ఇటీవలే మెమోలు జారీ చేశారు. ప్రతి సోమవారం జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో(పీజీఆర్ఎస్) ఫిర్యాదుల వెల్లువతో జిల్లాలోని మూడు వర్సిటీలపై ఫిర్యాదులు నమోదయ్యాయి. ఓ వర్సిటీపై ఇదే నెలలో వివిధ పత్రికల్లో ఆరు వ్యతిరేక కథనాలు, అడ్వర్స్ వార్తల బ్లాగ్‌లో నమోదు కావడంతో సంజాయిషీ కోరడం వర్సిటీల్లో చర్చనీయాంశమైంది. ఈక్రమంలో ఓ వర్సిటీ రిజిస్ట్రార్ స్వయం ప్రతిపత్తి(ఆటానమస్)తో కూడిన వర్సిటీలపై కలెక్టర్ పెత్తనం ఏమిటని కొందరు ప్రొఫెసర్ల వద్ద ప్రస్తావించడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. పాలన అంతా సవ్యంగా సాగినప్పుడు సంజాయిషీ ఇచ్చుకునే అవకాశం ఉండదు కదా.. తప్పులు చేయనప్పుడు ఇలాంటి పరిస్థితులు ఎందుకు వస్తాయంటూ కొందరు ప్రొఫెసర్లు రిజిస్ట్రార్ల తీరుపై చర్చించుకోవడం విశేషం.

టీవీ, సెల్‌ఫోన్లతో కంటి సమస్యలు

- సూపరింటెండెంట్ సత్యనారాయణ రెడ్డి

కర్నూలు హాస్పిటల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): సెల్‌ఫోన్లు, టీవీలను అధికంగా చూడటం వల్లే కంటి సమస్యలు అధికమవుతున్నాయని కర్నూలు ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.సత్యనారాయణ రెడ్డి అన్నారు. ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా గురువారం హాస్పిటల్‌లో వైద్యులు, నర్సింగ్ సిబ్బందితో కలిసి ఆయన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్ కారణంగా ఇటీవల కాలంలో విద్యార్థుల్లో కంటి చూపు మందగిస్తోందన్నారు. సెల్‌ఫోన్, ల్యాప్‌ట్యాప్, టీవీని 20 నిమిషాలు చూస్తే 20 సెకన్ల పాటు కళ్లకు విశ్రాంతి ఇవ్వాలని సూచించారు. చిన్న పిల్లల్లో విటమిన్ లోపాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. క్యారెట్, ఆకుపచ్చ కూరగాయలు, మామిడి పండ్లను తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంధత్వ నివారణ సంఘం కార్యదర్శి డాక్టర్ సంధ్యారెడ్డి, ఐ-హాస్పిటల్ ఆర్ఎంవో జి.భరత్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ సందీప్, సాయికిరణ్, నర్సింగ్ సూపరింటెండెంట్ విశాలక్ష్మి పాల్గొన్నారు.

పెళ్లికి నిరాకరించారని యువతి బలవన్మరణం

సంజామల, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రేమ పెళ్లికి పెద్దలు నిరాకరించారని ఓ యువతి బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటన మండలంలోని కానాల గ్రామంలో చోటుచేసుకున్నట్లు ఎస్ఐ రమణయ్య తెలిపారు. వివరాలు.. గ్రామానికి చెందిన మహమ్మద్ హుసేన్ కూతురు హుసేన్‌బీ(29) అదే గ్రామానికి చెందిన కిరణ్‌ను చిన్ననాటి నుంచి ప్రేమించింది. అతడు టీటీసీ, బీఈడీ పూర్తిచేశాడు. ఇటీవలే హుసేన్‌బీ కుటుంబీకులు ఆమెకు పెళ్లి ప్రయత్నాలు చేశారు. ఆమె కిరణ్‌నే పెళ్లి చేసుకుంటానంటూ మొండికేసింది. వారు నిరాకరించడంతో మనస్తాపం చెందింది. బుధవారం అర్ధరాత్రి విష ద్రావణం తాగి ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు అపస్మారక స్థితికి చేరుకున్న ఆమెను కోవెలకుంట్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. మృతదేహాన్ని శవ పరీక్ష చేయించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రాహుల్ నాయకత్వాన్ని దేశం కోరుతోంది

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి గణేష్



మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి గణేష్

కర్నూలు అర్బన్, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): దేశ ప్రజలు రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కోరుతున్నారని ఏఐసీసీ కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి గణేష్ కుమార్ యాదవ్ అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ సభ్యుడు జే.లక్ష్మీనరసింహ అధ్యక్షతన డీసీసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతోందన్నారు. 11 సంవత్సరాల బీజేపీ పాలనతో దేశ ప్రజలు జీఎస్టీ పేరుతో పన్నుల భారంతో విసిగిపోయారని తెలిపారు. బీహార్ ఎన్నికల్లో జీఎస్టీ అంశం తెరపైకి తెచ్చి మరోసారి ఓట్లు దండుకునేందుకు ప్రజలను ప్రధాని మోదీ మభ్యపెడుతున్నారని ఆరోపించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి మాట్లాడుతూ బీజేపీ ఓట్ల దొంగతనం బయటకు తీసిన రాహుల్ గాంధీకి మద్దతుగా సంతకాల సేకరణ చేపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్ బాబు, మాజీ డీసీసీ కె.బాబురావు, నియోజకవర్గాల ఇన్‌చార్జి ఎం.ఖాసీం, అనంతరత్నం మాదిగ, రమేష్ యాదవ్, దేవిశెట్టి ప్రకాష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బి.మహేంద్ర నాయుడు, వై.మారుతి రావు, షేక్ ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.


చింతకుంట నుంచి లారీలో పిల్లా పాపలతో వలస వెళ్తున్న గ్రామస్తులు


మూటలు మోసుకుని వలస వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న చింతకుంట వాసులు


తెలంగాణకు వలస వెళ్లేందుకు బిందెలతో నడిచి వస్తున్న గ్రామస్తులు

చింతకుంట చిన్నబోయింది

- 200 కుటుంబాలు కోసిగి నుంచి తెలంగాణకు వలసలు
- నిర్మానుష్యంగా గ్రామం
- ఎటుచూసినా ఇళ్లకు తాళాలు
- ఈ ఏడాది కూలీలతో పాటు రైతులదీ ఇదే
- 12 వాహనాల్లో పయనం

రాయలసీమలో కరువుకు కర్నూలు పశ్చిమ పల్లెలు కేరాఫ్‌గా ఉన్నాయి. పిడికెడు అన్నం కోసం ప్రజలు పాట్లు పడుతున్నారు. వ్యవసాయాన్నే నమ్ముకున్న అన్నదాత అప్పుల పాలయ్యాడు.. బతుకు దుర్భరమై.. గుండె భారమై.. పిల్లాపాపలతో వలసబాట పట్టారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 12 వాహనాల్లో తెలంగాణకు పయనం అయ్యారు. చదువుకునే పిల్లలు సైతం జీవన పోరుకు సిద్ధమయ్యారు. రాయలసీమ ముఖద్వారమైన కర్నూలు జిల్లా కోసిగి మండలంలోని చింతకుంట చిన్నబోయింది. గ్రామంలో ఏ ఇంటికి చూసినా తాళాలే కనిపిస్తున్నాయి. ఇంట్లో అందరూ వలస వెళ్లడంతో పెద్దదిక్కు ఉన్న వారు తమ కొడుకులు, కోడళ్ల స్థితిని చూసి కన్నీటితో వీడ్కోలు పలికారు. ఊరంతా వలస వెళ్లడంతో నిర్మానుష్యంగా మారింది. ఈ పాపానికి కారుకులు ఎవరు? అధికారులా? ప్రజాప్రతినిధులా? లేక పాలకులా?. ఏది ఏమైనా ఈ దృశ్యాలను చూస్తే ఎంతటి వారికైనా కన్నీళ్లు రావాల్సిందే..

కోసిగి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): చింతకుంట గ్రామం వలసలతో చిన్నబోయింది. గ్రామంలో 3,200 మంది జనాభా ఉంది. 2,150 మంది ఓటర్లు ఉన్నారు. ఇటీవలే అందరూ కలిసి దసరా పండుగ చేసుకున్నారు. గ్రామం అంతా వలసబాట పట్టారు. ఈ ఏడాది కూలీలతో పాటు రైతులు కూడా వ్యవసాయంలో తీవ్రంగా నష్టపోవడంతో ఇంటికి తాళం వేసి పంటల కోసం చేసిన అప్పులు తీర్చాలని, పిల్లాపాపలతో కలిసి తెలంగాణకు వలసబాట పట్టారు. గురువారం చింతకుంట గ్రామం నుంచే 12 వాహనాల్లో సుమారు 180 కుటుంబాల నుంచి 1200 మంది జనాభాకు పైగా పిల్లాపాపలతో కలిసి మూటముళ్ల సర్దుకుని తెలంగాణాలోని వికారాబాద్‌కు పత్తి పనుల కోసం వెళ్లారు. కొందరు రైతులు మొదటిసారిగా దుఃఖంతో చేసిన అప్పులు కట్టేందుకు పిల్లాపాపలతో కలిసి వలసబాట పట్టారు. బడుల్లో చదువుకునే సుమారు 80 మంది దాకా చిన్నారులు సైతం తల్లిదండ్రులను అనుసరించారు. విద్యార్థులు సైతం తల్లిదండ్రుల వెంట వెళ్లడంతో ప్రభుత్వ బడులలో హాజరు శాతం దక్కింది. ఇప్పుడిప్పుడే పశ్చిమ ప్రాంతంలో వలసలు మొదలయ్యాయి. కోసిగి మండలంలో వేలాది సంఖ్యలో వలసబాట పట్టేందుకు పయనమవుతున్నారు.



ఈ ఫొటోలోని విద్యార్థి పులుసు ప్రవీణ్. నాలుగో తరగతి చదువుతున్నాడు. తండ్రి పులుసు చిన్న వీరన్న ఇంటికి తాళం వేసి వలస వెళ్తున్నాడు. కుమారుడిని సైతం తీసుకెళ్తున్నాడు. నేను రాను చదువుకుంటానని ప్రవీణ్ ఏడుస్తూ మారం చేస్తున్న దృశ్యం అందరినీ కలిచివేసింది. ఇంటికి తాళం వేశామని. ఎవరు నీకు అన్నం పెడుతారని తండ్రి ఈరన్న చెప్పినా వినకుండా ఏడుస్తూ మారం చేశాడు. ఇక గత్యంతరం లేక వీరన్న తన చెల్లెలి ఇంట్లో వదిలి వలస వెళ్లాడు.

మా బతుకులు మారవు.. వలస తప్పదు



ప్రతి ఏటా మేము మా పిల్లలను వెంట పెట్టుకుని వలస వెళ్తున్నాం. మా బతుకులు మారడం లేదు. సుగ్గికి వెళ్లాలని ఎవరూ అనుకోం. ఇక్కడే ఉంటే పెద్దవారికి పనులు దొరుకుతాయి. పిల్లలకు పనులు ఉండవు. సుగ్గికి వెళితే పని చేసి నాలుగు రూపాయలు వెనుకేసుకుంటాం.

- పీకలబెట్ట అయ్యమ్మ, చింతకుంట గ్రామం

ఇక్కడే ఉంటే అన్నం పెట్టేది ఎవరు?



మా అమ్మనాన్న ఇంటికి తాళం వేసి తమ్ముడిని వలస తీసుకెళ్తున్నారు. ఇక్కడే ఉంటే నాకు అన్నం ఎవరూ పెట్టరు. అందుకే నేను కూడా మా అమ్మనాన్నలతో కలిసి వలస వెళ్తున్నా..

- హరికృష్ణ, 6వ తరగతి విద్యార్థి, పల్లెపాడు హైస్కూల్

రైతు కష్టం పగవాడికి వద్దు



ఏడెకరాల పొలంలో మూడెకరాల ఉల్లి, మూడెకరాల పత్తి, ఒక ఎకరా వేరుశనగ వేశా. రూ.4లక్షల మేర పెట్టుబడి పెట్టాను. ఒక్క ఎకరాకు డబ్బులు కూడా రాలేదు. రూ.4లక్షలు అప్పులయ్యాయి. ఇది రైతుల దీన స్థితి. ఈకష్టం పగవాడికి కూడా వద్దు.

- పులుసు చిన్న వీరన్న, చింతకుంట

ప్రభుత్వమే ఆదుకోవాలి



ఈ ఏడాది రైతులు తీవ్రంగా నష్టపోయాం. పంట నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వమే రైతులను ఆదుకోవాలి. లేకపోతే అప్పులను తీర్చేందుకు ఒక్క రైతు కూడా గ్రామంలో ఉండడు.

- హనుమయ్యగారి చింతలయ్య, రైతు, చింతకుంట గ్రామం

అమ్మా వెళ్లి వస్తా..

- పాఠశాలకు వెళ్తూ అనంత లోకాలకు..
- రోడ్డుప్రమాదంలో తండ్రీకొడుకు దుర్మరణం
- బిల్లేకల్ సమీపంలో ఘటన
- మృతులు క్రిష్ణగిరి మండలం పోతుగల్లు వాసులు


శ్రీనివాసులు (ఫైల్)


దాసరి మహేష్ (ఫైల్)

ఆస్పరి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): హాస్టల్ ఉండి చదువుకుంటున్న కొడుకు దసరా సెలవులకు ఇంటికొచ్చాడు.. సెలవులంతా కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపాడు.. ఎంతో ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు.. ఇంతలోనే సెలవులు ముగిశాయి.. బడులు తెరుచుకున్నాయి.. 'అమ్మా వెళ్లి వస్తా.. అక్క.. చెల్లి జాగ్రత్త..' మళ్లీ సెలవుల్లో వస్తా.. అంటూ తల్లి, అక్క, చెల్లితో అన్న చివరి మాటలు.. ఇక కొడుకును తీసుకొని పాఠశాలలో వదిలేందుకు బైక్‌పై తండ్రి బయలుదేరారు. తండ్రీకొడుకులు మాట్లాడుకుంటూ ఒక గంట పాటు ప్రయాణాన్ని సాఫీగా సాగించారు.. ఇంకో గంటల్లో వారు తమ గమ్యస్థానానికి చేరుకునే వారు.. అంతలోనే అతివేగంతో ఎదురుగా లారీ రూపంలో మృత్యువు వచ్చి వారి కబళించింది. ఈ ప్రమాదంలో విద్యార్థి శ్రీనివాసులు(14) అక్కడికక్కడే చనిపోయాడు. తండ్రిని కర్నూలుకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ హృదయ విదారక ఘటన గురువారం ఆస్పరి మండలంలోని బిల్లేకల్ గ్రామ సమీపంలో చోటుచేసుకున్నట్లు సీఐ గంగాధర్ తెలిపారు. వివరాలు.. క్రిష్ణగిరి మండలం పోతుగల్లు గ్రామానికి చెందిన మాల దాసరి శ్రీనివాసులు(14) అరికెర గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. దసరా సెలవులు నిమిత్తం గ్రామానికి వచ్చాడు. సెలవులు ముగియగా తండ్రి మాల దాసరి మహేష్(45)తో కలిసి బైక్‌పై పాఠశాలకు పయనమయ్యాడు. బిల్లేకల్ గ్రామ సమీపంగా చేరుకున్నారు. బళ్లారి వైపు నుంచి కర్నూలుకు వెళ్తున్న లారీ అతివేగంగా ఎదురుగా వచ్చి వీరి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో విద్యార్థి శ్రీనివాసులు అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్రంగా గాయపడిన దాసరి మహేష్‌ను కర్నూలు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడికి భార్య రామేశ్వరమ్మ, ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. తండ్రీకొడుకు మృతితో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

చింతకుంటలో గొర్రెల మందపై చిరుత దాడి

కోసిగి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో గురువారం గొర్రెల మందపై చిరుతపులి మెరుపుదాడి చేసి ఒక గొర్రెను లాక్కెళ్లింది. గ్రామ సమీపంలోని కొండ దగ్గర గొర్రెల మందపై చిరుత ఒక్కసారిగా విరుచుకుపడి గొర్రెను ఎత్తుకెళ్లిందని, తాము భయంతో పరుగులు తీయాల్సి వచ్చిందని గొర్రెల కాపరి సాబాయి చిన్నతిక్కయ్య తెలిపాడు. గతంలో కూడా రెండు గొర్రెలపై చిరుత దాడి చేసి చంపేసిందన్నారు.

బాలిక అదృశ్యం

కర్నూలు క్రైం, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బాలిక అదృశ్యమైనట్లు కేసు నమోదైంది. సంతోష్‌నగర్ చెందిన ఈ బాలిక శుక్రవారం ఉదయం కళాశాలకు వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు అన్ని చోట్ల, బంధువుల, తెలిసిన వారి ఇళ్లలో గాలించారు. ఎక్కడా ఆచూకీ లభ్యం కాకపోవడంతో గురువారం రాత్రి పోలీసులను ఆశ్రయించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ ఆత్మహత్య

ఎమ్మిగనూరు టౌన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సోగనూరు రోడ్డు కాలనీకి చెందిన సునీత (39) అనే మహిళ భర్త వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన మేరకు వివరాలు.. సోగనూరు రోడ్డు కాలనీకి చెందిన సునీత, భర్త అజాక్ గుజిరి పని చేస్తూ జీవనం సాగించేవారు. వీరికి ముగ్గురు పిల్లలు. మద్యానికి బానిసైన అజాక్ రోజు తాగి వచ్చి సునీతను మానసికంగా హింసించేవాడు. ఈ వేధింపులు భరించలేక సునీత గురువారం ఆత్మహత్య చేసుకుందని ఆమె కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అవుకులో వ్యక్తి..

అవుకు, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బెస్త వీధికి చెందిన శేగు గురువయ్య (47) క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ రాజారెడి తెలిపిన వివరాలివీ.. గురువయ్య భార్య గంగాజనమ్మ నాలుగు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. భార్య మరణంతో గురువయ్య మనోవేదనకు గురై ఇంటిపైకి వెళ్లి క్రిమిసంహారిక మందును తాగాడు. కుటుంబసభ్యులు గమనించి అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గురువయ్యకు కుమారుడు ఉన్నాడు. తల్లి అంజనమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పీఎం సభను విజయవంతం చేద్దాం

- జన సమీకరణలో విష్ణు మార్క్ చూపించాలి
- ప్రజల దాహార్తిని తీర్చే బాధ్యత తీసుకుంటా
- జోన్-5 టీడీపీ ఇన్‌చార్జి బీద రవిచంద్రయాదవ్


మాట్లాడుతున్న జోన్-5 టీడీపీ ఇన్‌చార్జి బీద రవిచంద్రయాదవ్

కర్నూలు రూరల్, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ సభను విజయంతం చేద్దామని రాయలసీమ జోన్-5 టీడీపీ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ టీడీపీ ముఖ్య నాయకులకు పిలుపునిచ్చారు. పీఎం, సీఎం పర్యటన నేపథ్యంలో గురువారం కోడుమూరు నియోజకవర్గ టీడీపీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఈసమావేశానికి అధ్యక్షత వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు రామలింగారెడ్డి, కేడీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీ సంజీవకుమార్ పాల్గన్నారు. ఈసందర్భంగా రవిచంద్రమాట్లాడుతూ భారీ జనసమీకరణ చేసి పీఎం సభలో విష్ణు మార్క్ చూపించాలని సూచించారు. జిల్లాల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కర్నూలు జిల్లాకు డ్రోన్‌సిటీ వంటి అనేక పరిశ్రమలు తీసుకొచ్చారన్నారు. 39ఏళ్ల తర్వాత కోడుమూరు నియోజకవర్గం టీడీపీ భారీమెజార్టీతో గెలిచి సంపూర్ణ అధికారంలో ఉన్నారని ఇక్కడి నుంచే జనసమీకరణ భారీగా ఉండాలని ఆయన కోరారు. కోడుమూరు, ప్యాలకుర్తి తాగునీటి ప్రాజెక్టు విషయంలో సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ప్రజల దాహార్తి తీర్చే బాధ్యత తీసుకుంటామన్నారు. తిక్కారెడ్డి మాట్లాడుతూ పీఎం సభకు దాదాపు 5లక్షలమంది జనసమీకరణ చేసి అందరం కలిసికట్టుగా జయప్రదం చేద్దామన్నారు. ప్రతి గ్రామానికి బస్సు ఏర్పాటుచేస్తామన్నారు. రామలింగారెడ్డి మాట్లాడుతూ కర్నూలు జిల్లాల్లో కోడుమూరు నియోజకవర్గం నుంచి బలమైన నాయకత్వం వుందన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి, బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల్లో కోడుమూరు నియోజకవర్గ కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

డీసీసీబీ లాభాలన్నీ ప్రజలకే

- వినూత్న డిపాజిట్లతో అత్యధిక వడ్డీ
- చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి

కర్నూలు అగ్రికల్చర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆర్జిస్తున్న లాభాలన్నీ ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామనీ బ్యాంకు చైర్మన్ ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా ప్రజలకు వినూత్న డిపాజిట్ల పథకాల ద్వారా ఎక్కువ వడ్డీని వాణిజ్య బ్యాంకులకంటే అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. గురువారం కర్నూలు నగరంలోని జిల్లా సహకార బ్యాంకు కాన్ఫరెన్స్ హాలులో దీపావళి, సహకార వారోత్సవాల సందర్భంగా 666 రోజుల కాల పరిమితితో సహకార ఉత్సవ్ అనే నూతన డిపాజిట్ల పథకాన్ని చైర్మన్ తన కార్యాలయంలో ప్రారంభించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజలకు దీపావళి సందర్భంగా వారికి ఎక్కువ ప్రయోజనాన్ని అందించే నూతన డిపాజిట్ పథకాన్ని అమలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా ఉమ్మడి జిల్లా ప్రజలకు, సీనియర్ సిటిజన్లకు అత్యధిక ప్రయోజనాన్ని కలిగించేలా 'నూతన ఉత్సవ్' అనే డిపాజిట్ పథకాన్ని ప్రారంభించామన్నారు. సీనియర్ సిటిజన్స్‌కు 8.10 వడ్డీ, సాధారణ ప్రజలకు 7.60 వడ్డీని డిపాజిట్ పథకం ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం గడువు ఈ ఏడాది నవంబరు 21వ తేదీ వరకు మాత్రమే అమలులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈవో రామాంజనేయులు, జిల్లా సహకార అధికారి వెంకటకృష్ణ, డిప్యూటీ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు త్రినాథ్ రెడ్డి, ఏ.గీత తదితరులు పాల్గొన్నారు.


నూతన డిపాజిట్ బ్రోచర్‌ను విడుదల చేస్తున్న చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి

కల్తీ మద్యం పరిశ్రమలు బయటపడుతున్నాయి

● వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి

కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎక్కడ చూసినా కల్తీ మద్యం కుటీర పరిశ్రమలు బయటపడుతున్నాయని వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి విమర్శించారు. గురువారం ఎస్వీ కాంప్లెక్స్‌లోని సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్వీ మాట్లాడుతూ 25 శాతం కల్తీ మద్యం రాష్ట్రంలోని నలుమూలలకు వెళ్లిపోయిందని అధికారులే స్పష్టం చేశారని అన్నారు. కల్తీ మద్యం కేసును వైసీపీకి అంటకట్టే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లో కల్తీ మద్యం దందా జరుగుతుందని ఆరోపించారు. సమావేశంలో కార్పొరేటర్లు ఎస్‌టి.షేక్ అహ్మద్, సోంపల్లి క్రిష్ణకాంత్‌రెడ్డి, జుబేర్ అహ్మద్, షాషావలి, సీనియర్ నాయకులు రాంపుల్లయ్య యాదవ్, నరసింహులు యాదవ్, షరీఫ్, తిరుమలేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలను పరిష్కరించాలి

కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు కాలనీలలో స్థానిక సమస్యలను పరిష్కరించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని గురువారం 3వ, 32, 18, 23 వార్డులలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, రోడ్లు, వికలాంగులు, వితంతువుల పెన్షన్లు, కరెంటు పోల్స్ తదితర సమస్యలను సీపీఎం నాయకులకు ప్రజలు వివరించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు విజయ రామాంజనేయులు, నగర కార్యదర్శి వర్గసభ్యులు ఎస్ఎండి.షరీఫ్, సుధాకరప్ప, ఆర్.నరసింహులు, షేక్షావలి, రాజేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

నగర పాలకలో నీటి సరఫరాకు అంతరాయం

కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): నగర పాలక కార్యాలయంలో సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. కార్యాలయంలో గత రెండు రోజులుగా వివిధ విభాగాల్లో నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో ఉద్యోగులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. నగర ప్రజలకు నీరు అందించే కార్యాలయానికి నీటి సరఫరా లేకపోవడం ఏమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఇదంతా కమిషనర్ దృష్టికి వెళ్లిందా లేదా అనే విషయంపై చర్చించుకుంటున్నారు. అదే విధంగా బాత్‌రూమ్‌లలో నీరు రాకపోవడంతో ఉద్యోగులు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న సింగిల్ విండో చైర్మన్ దానమయ్య

గూడూరు, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): సహకార ఉత్సవ్ డిపాజిట్ పథకంను ఖాతాదారులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ బి దానమయ్య అన్నారు. గురువారం గూడూరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో సహకార వారోత్సవాలను సింగిల్ విండో చైర్మన్ బి దానమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ దానమయ్య మాట్లాడుతూ సహకార ఉత్సవ్ డిపాజిట్ పథకం రైతులకు, ఖాతాదారులకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ గూడూరు బ్రాంచ్ చీఫ్ మేనేజర్ యూనిటీ, సూపర్‌వైజర్ విష్ణు, సీఈవో శివ కుమార్ రెడ్డి, సహకార పరపతి సంఘం పాల్గొన్నారు.

ఘనంగా కాన్షీరాం 19వ వర్ధంతి



మాట్లాడుతున్న నక్కలమిట్ట శ్రీనివాసులు

కర్నూలు ఎడ్యుకేషన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక అంబేడ్కర్ భవన్‌లో గురువారం బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరాం వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు మాట్లాడుతూ కాన్షీరాం ప్రజల సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేశారని తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోజెస్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేషఫణి, బీసీ, ఎస్టీ, ఎస్సీ మైనార్టీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, దళిత సమైఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ముపాలం శ్రీనివాసులు ఉన్నారు.

అన్న క్యాంటీన్ తనిఖీ



అన్న క్యాంటీన్‌లో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

కర్నూలు కలెక్టరేట్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను గురువారం కలెక్టర్ డా.సిరి అకస్మిక తనిఖీ చేశారు. అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న వారితో కలెక్టర్ భోజనం బాగుందా రుచిగా వండుతున్నారా, పరిసరాలు శుభ్రంగా ఉన్నాయా అని ఆరా తీశారు. బాగుందని భోజనం చేస్తున్న వారు సమాధానం ఇచ్చారు. వండిన పదార్థాలను పరిశీలించారు. భోజనం నాణ్యతగా ఉండాలని, రుచితో పాటు శుచిగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

మురుగు చెంత బతుకు చింత!



ఇళ్ల మధ్య నిలిచిన మురుగు

జ్వరాలు వస్తున్నాయి



నాలుగేళ్ల నుంచి మురుగునీరు ముందుకెళ్లడం లేదు. దోమలు, ఈగలు పెరిగిపోయాయి. మురుగునీటిలో పందులు పొర్లుతున్నాయి. శరీరంపై దద్దుర్లు ఏర్పడుతున్నాయి.

● వీరలక్ష్మి, కల్లపరి

ట్యాంకు నీటిని తాగుతున్నాం



ట్యాంకు చుట్టూ మురుగునీరు ఉంది. పైపులు, వాల్వులు ఏమాత్రం లీకేజీ ఏర్పడినా మురుగునీరు చేరుతుంది. గత్యంతరం లేక ట్యాంకు నుంచి కొళాయిలకు వచ్చేనీటిని పట్టుకుంటున్నాం.

- తిమ్మప్ప, కల్లపరి

● కల్లపరిలో ఏళ్లుగా తొలగని మురుగునీరు
● ఓవర్ ట్యాంకును చుట్టేసిన మురుగు
● పరిష్కారం చూపని అధికారులు

కోడుమూరు రూరల్, అక్టోబరు 9, (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వర్షపునీరు ఎక్కడికక్కడే నిలిచిపోయింది. ఈ నీటి వల్ల దుర్వాసన వెదజల్లుతుండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. మండలంలో ఏ గ్రామం చూసినా డ్రైనేజీ వ్యవస్థ వేధిస్తోంది. డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడంతో మురుగు నీరు, వర్షపునీరు ఖాళీ స్థలాలు, రోడ్లపైనే నిల్వ ఉంటోంది. డ్రైనేజీలు నిర్మించాలని అనేక సార్లు అధికారులను, ప్రజాప్రతినిధులును కోరినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని కల్లపరి, పులకుర్తి, వల్కూరు, ప్యాలకుర్తిలో దారుణంగా తయారైంది. పులకుర్తి రహదారిలో ఉన్న బీసీ కాలనీలో ఇళ్ల పరిసరాల్లో మురుగు నిలిచింది. ఇక్కడ దాదాపు నాలుగేళ్లకు పైగా ప్రజలు మురుగు నీటి మధ్యనే జీవనం సాగిస్తున్నారు. ఎగువ కాలనీల ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థపునీరంతా వచ్చి ఇక్కడ చేరుతోంది. దీనికితోడు వర్షపునీరు కూడా అదనం. మురుగునీరు ముందుకెళ్లే మార్గం లేకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో దోమలు, ఈగలు తాకిడి పెరిగాయి. అలాగే మురుగునీటిలో పందులు, కుక్కలు పొర్లుతున్నాయి. ఇక్కడే ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకును కూడా మురుగునీరు చుట్టేసింది. అయినా అధికారులకు చలనం లేదు. బీటీ రోడ్డు నిర్మాణ సమయంలో మురుగునీరు ముందుకెళ్లడానికి మార్గం ఏర్పాటుకు కొందరు వ్యతిరేకించడంతో సమస్య ఏర్పడింది. అప్పటి నుంచి ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. తరచూ శరీరంపై దద్దుర్లు, జ్వరం బారిన పడుతున్నారు.



కల్లపరిలో కంపు కొడుతున్న మురుగు



చిన్నారికి ఏర్పడిన దద్దుర్లు



సంపులో పేరుకపోయిన చెత్తచెదారం

పుస్తకావిష్కరణ



పుస్తకావిష్కరణ చేస్తున్న చైర్మన్ కేవీ సుబ్బారెడ్డి

కర్నూలు ఎడ్యుకేషన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం 'లీనియర్ ఆల్‌జిబ్రాస్ అండ్ కాల్కులస్ ఫర్ ఇంజనీరింగ్' అనే పుస్తకావిష్కరణను కళాశాల చైర్మన్ కేవీ సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ పుస్తకం ఇంజనీరింగ్ విద్యార్థుల్లో గణితంపై నమ్మకం, ఆసక్తి పెంపొందించి చదువులో రాణించడానికి కొత్త మార్గాన్ని చూపిస్తుందన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ విజయలక్ష్మి, డా.ఎం.హరికృష్ణ, డా.షరీఫ్, డా.బి.లక్ష్మన్న, జి.బాలకృష్ణమరాజు పాల్గొన్నారు.

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



రాజును సన్మానిస్తున్న సీపీఎం నాయకులు

కోడుమూరు, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): సీపీఎం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఎంపికైన కోడుమూరుకు చెందిన రాజును ఘనంగా సన్మానించారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో గురువారం రాజు మాట్లాడుతూ చేనేత వస్త్రాలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వలన చేనేత కార్మికులు మనుగడ కష్టంగా మారిందన్నారు. చేనేత ముడి సరుకులపై జీఎస్టీని పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుడికి ప్రభుత్వం ఏడాదికి రూ.35వేలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సీపీఎం, సీఐటీయూ నాయకులు గఫూర్‌మియా, వీరన్న, లక్ష్మన్న, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న కృష్ణారెడ్డి

కోడుమూరు, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): స్థానిక హైస్కూల్ మైదానంలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాలుర ఆటల పోటీలు గురువారం ప్రారంభించారు. అండర్ 14 అండ్ 17 ఆటల పోటీల్లో భాగంగా వాలీబాల్, కబడ్డీ, కోకో, చదరంగం, షటిల్ బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ పోటీలను పాఠశాల స్థలదాత కుటుంబం సభ్యుడు జి.కృష్ణారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచంద్రుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు సరేంద్ర, రఫీక్, రసూల్, చంద్రిక రాజు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బధిరుల దినోత్సవం

కోడుమూరు, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అంతర్జాతీయ బధిరుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ బధిరుల సాధనలను ప్రదర్శించడానికి వాళ్ల హక్కులు, సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి ప్రతి ఒక్కరూ దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జీఎస్టీపై అవగాహన సదస్సు



జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ గౌస్ మహమ్మద్, బ్యాంకు సిబ్బంది

కర్నూలు కల్చరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆదేశాల మేరకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఆధ్వర్యంలో జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం మౌర్య ఇన్‌లోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ సదస్సులో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ గౌస్ మహమ్మద్, ఇన్సూరెన్స్ అధికారి నరసింహ, బ్యాంకు సిబ్బంది జీఎస్టీ వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించారు. జీఎస్టీ ద్వారా ప్రజలకు జరిగే మేలును ఫ్లకార్డుల ద్వారా ప్రదర్శన చేశారు.



మాట్లాడుతున్న డాక్టర్ వినీషారెడ్డి

కర్నూలు హస్పిటల్: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కొత్తగా ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆదా, భద్రత వస్తుందని, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.వినూషా రెడ్డి అన్నారు. గురువారం నగరంలోని ప్రకాష్‌నగర్‌లో ఉన్న వీఆర్ మల్టీ స్పెషాలిటీ హస్పిటల్‌లో ఆమె జీఎస్టీ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

● దేశంలోని ప్రజల జీవన సౌలభ్యం ఆర్థిక పరిపుష్టి కోసం కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0ని అమలులోకి తెచ్చిందని అడిషినల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డా.కే.చిట్టినరసమ్మ అన్నారు. జీఎస్టీ 2.0 అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సాయి సుధీర్, డా.మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

● జీఎస్‌టీ సూపర్ సేవింగ్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గురువారం కర్నూలు జీజీహెచ్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం ధన్వంతరీ హాలులో సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సీఎస్ఆర్ఎంవో డా.వెంకటరమణ డిప్యూటీ సీఎస్ఆర్ఎంవో డా.పద్మజ, అడ్మినిస్ట్రేటర్ పి.సింధు సుబ్రహ్మణ్యం, హస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఎస్పీ సావిత్రిబాయి పాల్గొన్నారు.

● కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణ వల్ల మందుల ధరలు తగ్గించడం జరిగిందని కర్నూలు ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎం.సత్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం కంటి ఆసుపత్రిలో జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు.



గూడూరులో మాట్లాడుతున్న వైద్యులు

గూడూరు: సూపర్ జీఎస్టీ ప్రయోజనాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ప్రత్యూష అన్నారు. గురువారం గూడూరు పీహెచ్‌సీలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ వలన కలుగు ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో శాంత కుమారి, డీవైహెచ్ఈవో కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రధాని సభకు మెప్మా సభ్యులు తరలిరండి



మాట్లాడుతున్న మెప్మా పీడీ శ్రీనివాసులు

కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్రమోడీ బహిరంగ సభకు మెప్మా సభ్యులు తరలిరావాలని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు అన్నారు. గురువారం నగర పాలక సమావేశ భవనంలో మెప్మా ఆర్‌పీలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 16న నంద్యాల రోడ్డులోని రాగమయూరి మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభకు ఎప్మా గ్రూప్ మహిళలను విస్తృతంగా సమీకరించాలని ఆదేశించారు. సమావేశంలో టెక్నికల్ ఎక్స్‌పర్ట్ మురళి, మెప్మా సిటి మిషన్ మేనేజర్ విజయ భాస్కర్‌రెడ్డి, టీఎంసీలు సుధాకర్, భారతి, సీఓలు, ఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

కల్లూరు, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): నగరంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ నగర సమాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో 97,107,108 వార్డు సచివాలయాల ముందు ధర్నా నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ సదాశివనగర్, ఎన్టీఆర్‌కాలనీలోని అర్హులైన లబ్ధిదారులకు 2 సెంట్ల ఇంటిస్థలం కేటాయించాలన్నారు. అనంతరం సచివాలయ కార్యదర్శులకు వినతిపత్రం అందించారు.

పెద్దపాడులో సమస్యలు పరిష్కరించాలి

కల్లూరు, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): 36వ వార్డు పెద్దపాడులో సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎం వార్డు కార్యదర్శి గోపి డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం బృందం ఆధ్వర్యంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈమేరకు బీరప్పగుడి సమీపంలో బాలికల ఎస్సీ స్కూల్ వద్ద మ్యాన్‌హోల్ ఏర్పాటు చేయాలని, ఎస్సీ కాలనీ ఎంపీపీ స్కూల్లో వరద నీరు చేరి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వార్డు సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.

నీటి కుంటలు రైతులకు ఉపయోగం

సి.బెళగల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): నీటి కుంటల వల్ల రైతులకు ఎంతో ఉపయోగకరమని ఎంపీడీవో రాణెమ్మ అన్నారు. గురువారం రైతులతో ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి పథకంలో మంజూరైన నీటి కుంటలు తవ్వుకోవడం వల్ల వర్షపునీరు చేరి భూగర్భజలాలు పెరిగాయన్నారు. అలాగే పంట పొలాలకు నీటిని వాడుకోవచ్చునని అన్నారు.

చెక్‌పోస్టులు ఏర్పాటు

● పలు లాడ్జిల్లో తనిఖీలు



వాహనదారుల రికార్డులను పరిశీలిస్తున్న పోలీసులు

కర్నూలు క్రైం, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూలు జిల్లా పర్యటన సందర్భంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. పలు కూడళ్లు, ప్రధాన మార్గాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలో పుల్లూరు టోల్ గేటు, నంద్యాల చెక్‌పోస్టు సమీపంలో, త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చెక్‌పోస్టు వద్ద నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉల్చాల జంక్షన్, గుత్తి పెట్రోల్ బంకు, ఓర్వకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో నన్నూరు టోల్‌గేటు వద్ద చెక్‌పాయింట్లు ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతాల్లో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేశారు. అలాగే నగరంలోని పలు లాడ్జిలు, ప్రధాన కూడళ్లలో స్పెషల్ పార్టీ పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. ప్రధాని పర్యటించే ప్రాంతాల్లో నిరంతర నిఘా ఏర్పాటు చేశారు.

హుండీ చోరీకి యత్నం

కర్నూలు క్రైం, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓదేవాలయంలో బంగారుపేటకు చెందిన ఓ మైనర్ బాలుడు హుండీ చోరీ యత్నం చేశాడు. స్థానికులు గుర్తించి ఆ బాలుడుని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

బిందు సేద్యంతో అధిక లాభాలు

సి.బెళగల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): బిందు సేద్యంతో అధిక లాభాలు అని అనంతపురం ఉద్యానవన శాఖాధికారులు రామిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పోలకల్లు, సంగాల, బ్రాహ్మణదొడ్డి గ్రామాల్లో రైతులు పెంచుతున్న పండ్లతోటలు బొప్పాయి, మునగ, శీను, దానిమ్మ, మామిడి, కొబ్బరితోటలను పరిశీలించారు. కోడుమూరు ఉద్యానవనశాఖ అధికారి మదన్‌మోహన్, అనిఫ్, ఏవోలు, రైతులు ఉన్నారు.

మైనార్టీ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు

కర్నూలు కలెక్టరేట్, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం నర్సింగ్ పూర్తి చేసిన మైనార్టీ విద్యార్థులు 21 నుంచి 40 సంవత్సరాలు వయసు కలవారు ఖతార్ దోహ దేశాలలో హోం కేర్ నర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.పర్వీన్ గురువారం తెలిపారు.

అన్యాయంగా ఉద్యోగాన్ని తొలగించారు..

కర్నూలు హస్పిటల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మెడికల్ కాలేజీలోని రాజ్‌విహార్ మెన్స్ హస్టల్‌లో గత ఏడేళ్ల నుంచి శానిటేషన్ సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న తనను విద్యార్హత డిగ్రీ లేదని అన్యాయంగా తొలగించాలని బాధితుడు నాగరాజు కుటుంబ సభ్యులతో కలిసి పద్మావతి శానిటేషన్ ఏజెన్సీ కార్యాలయం ఎదుట గురువారం ఆందోళనకు దిగారు. ప్రకాశం జిల్లా మార్కాపురం నుంచి బతుకుతెరువు కోసం వచ్చిన తనను ఏ మాత్రం కారణం లేకుండా గురువారం నుంచి విధుల నుంచి ఏజెన్సీ ప్రతినిధులు తొలగించారన్నారు. ఈ విషయాన్ని కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు.

దుర్గమ్మా.. ఇదేమి కష్టం..!

● అమ్మవారికి..అవమానం..
● పూర్తిగా నీటిలో మునగని అమ్మవారి విగ్రహాలు
● అధికారుల నిర్లక్ష్యం...



నదిఒడ్డునే పాడేసిన విగ్రహాలు

నది పారుతున్నా మునగని విగ్రహాలు

విగ్రహాల పక్కనే బట్టలను ఉతుకుతున్న రజకులు

నగరంలో గత వారం సంకల్‌బాగ్ వద్ద తుంగభద్ర నదిలో దుర్గామాత విగ్రహాలను నిమజ్జనం చేశారు. తుంగభద్రలో నీరు పుష్కలంగా ఉంది. కొందరు చేసిన పనుల వల్ల సుమారు 20 నుంచి 30 దుర్గమ్మ విగ్రహాలు పూర్తిస్థాయిలో నీటిలో మునగలేదు. దీంతో వారం రోజులుగా అక్కడే దోబీ ఘాట్‌లో రజకులు బట్టలు ఉతుకుతున్నారు. దీంతో రజకులకు సంబంధించి బట్టలు ఉతికిన నీరంతా అమ్మవారి విగ్రహాలకు తాకుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విగ్రహాలు పూర్తిగా నీటమునిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. అలా చేయకుండా వదిలేయడంతో నదిపక్కనే కుప్పలుకుప్పలుగా పడ్డాయి. 11 రోజుల పాటు ఎంతో భక్తుల శ్రద్ధలతో పూజలు చేసిన అమ్మవారిని ఇలా అడ్డదిడ్డంగా పాడేయం ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

● కర్నూలు న్యూసిటీ

కల్తీ మద్యం పరిశ్రమలు బయటపడుతున్నాయి

●వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి

కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎక్కడ చూసినా కల్తీ మద్యం కుటీర పరిశ్రమలు బయటపడుతున్నాయని వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి విమర్శించారు. గురువారం ఎస్వీ కాంప్లెక్స్‌లోని సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్వీ మాట్లాడుతూ 25 శాతం కల్తీ మద్యం రాష్ట్రంలోని నలుమూలలకు వెళ్లిపోయిందని అధికారులే స్పష్టం చేశారని అన్నారు. కల్తీ మద్యం కేసును వైసీపీకి అంటకట్టే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లో కల్తీ మద్యం దందా జరుగుతుందని ఆరోపించారు. సమావేశంలో కార్పొరేటర్లు ఎస్‌టి.షేక్ అహ్మద్, సోంపల్లి క్రిష్ణకాంత్‌రెడ్డి, జుబేర్ అహ్మద్, షాషావలి, సీనియర్ నాయకులు రాంపుల్లయ్య యాదవ్, నరసింహులు యాదవ్, షరీఫ్, తిరుమలేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలను పరిష్కరించాలి

కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు కాలనీలలో స్థానిక సమస్యలను పరిష్కరించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని గురువారం 3వ, 32, 18, 23 వార్డులలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, రోడ్లు, వికలాంగులు, వితంతువుల పెన్షన్లు, కరెంటు పోల్స్ తదితర సమస్యలను సీపీఎం నాయకులకు ప్రజలు వివరించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు విజయ రామాంజనేయులు, నగర కార్యదర్శి వర్గసభ్యులు ఎస్ఎండి.షరీఫ్, సుధాకరప్ప, ఆర్.నరసింహులు, షేక్షావలి, రాజేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

నగర పాలకలో నీటి సరఫరాకు అంతరాయం

కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): నగర పాలక కార్యాలయంలో సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. కార్యాలయంలో గత రెండు రోజులుగా వివిధ విభాగాల్లో నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో ఉద్యోగులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. నగర ప్రజలకు నీరు అందించే కార్యాలయానికి నీటి సరఫరా లేకపోవడం ఏమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఇదంతా కమిషనర్ దృష్టికి వెళ్లిందా లేదా అనే విషయంపై చర్చించుకుంటున్నారు. అదే విధంగా బాత్‌రూమ్‌లలో నీరు రాకపోవడంతో ఉద్యోగులు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న సింగిల్ విండో చైర్మన్ దానమయ్య

గూడూరు, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): సహకార ఉత్సవ్ డిపాజిట్ పథకంను ఖాతాదారులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ బి దానమయ్య అన్నారు. గురువారం గూడూరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో సహకార వారోత్సవాలను సింగిల్ విండో చైర్మన్ బి దానమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ దానమయ్య మాట్లాడుతూ సహకార ఉత్సవ్ డిపాజిట్ పథకం రైతులకు, ఖాతాదారులకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ గూడూరు బ్రాంచ్ చీఫ్ మేనేజర్ యూనిటీ, సూపర్‌వైజర్ విష్ణు, సీఈవో శివ కుమార్ రెడ్డి, సహకార పరపతి సంఘం పాల్గొన్నారు.

ఘనంగా కాన్షీరాం 19వ వర్ధంతి



మాట్లాడుతున్న నక్కలమిట్ట శ్రీనివాసులు

కర్నూలు ఎడ్యుకేషన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక అంబేడ్కర్ భవన్‌లో గురువారం బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరాం వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు మాట్లాడుతూ కాన్షీరాం ప్రజల సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేశారని తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోజెస్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేషఫణి, బీసీ, ఎస్టీ, ఎస్సీ మైనార్టీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, దళిత సమైఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ముపాలం శ్రీనివాసులు ఉన్నారు.

అన్న క్యాంటీన్ తనిఖీ



అన్న క్యాంటీన్‌లో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

కర్నూలు కలెక్టరేట్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను గురువారం కలెక్టర్ డా.సిరి ఆకస్మిక తనిఖీ చేశారు. అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న వారితో కలెక్టర్ భోజనం బాగుందా రుచిగా వండుతున్నారా, పరిసరాలు శుభ్రంగా ఉన్నాయా అని ఆరా తీశారు. బాగుందని భోజనం చేస్తున్న వారు సమాధానం ఇచ్చారు. వండిన పదార్థాలను పరిశీలించారు. భోజనం నాణ్యతగా ఉండాలని, రుచితో పాటు శుచిగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.



ఇళ్ల మధ్య నిలిచిన మురుగు

మురుగు చెంత బతుకు చింత!

జ్వరాలు వస్తున్నాయి



నాలుగేళ్ల నుంచి మురుగునీరు ముందుకెళ్లడం లేదు. దోమలు, ఈగలు పెరిగిపోయాయి. మురుగునీటిలో పందులు పొర్లుతున్నాయి. శరీరంపై దద్దుర్లు ఏర్పడుతున్నాయి.

● వీరలక్ష్మి, కల్లపరి

ట్యాంకు నీటిని తాగుతున్నాం



ట్యాంకు చుట్టూ మురుగునీరు ఉంది. పైపులు, వాల్వ్‌లు ఏమాత్రం లీకేజీ ఏర్పడినా మురుగునీరు చేరుతుంది. గత్యంతరం లేక ట్యాంకు నుంచి కొళాయిలకు వచ్చేనీటిని పట్టుకుంటున్నాం.

- తిమ్మప్ప, కల్లపరి

● కల్లపరిలో ఏళ్లుగా తొలగని మురుగునీరు
● ఓవర్ ట్యాంకును చుట్టేసిన మురుగు
● పరిష్కారం చూపని అధికారులు

కోడుమూరు రూరల్, అక్టోబరు 9, (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వర్షపునీరు ఎక్కడికక్కడే నిలిచిపోయింది. ఈ నీటి వల్ల దుర్వాసన వెదజల్లుతుండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. మండలంలో ఏ గ్రామం చూసినా డ్రైనేజీ వ్యవస్థ వేధిస్తోంది. డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు, వర్షపునీరు ఖాళీ స్థలాలు, రోడ్లపైనే నిల్వ ఉంటోంది. డ్రైనేజీలు నిర్మించాలని అనేక సార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని కల్లపరి, పులకుర్తి, వల్కూరు, ప్యాలకుర్తిలో దారుణంగా తయారైంది. పులకుర్తి రహదారిలో ఉన్న బీసీ కాలనీలో ఇళ్ల పరిసరాల్లో మురుగు నిలిచింది. ఇక్కడ దాదాపు నాలుగేళ్లకు పైగా ప్రజలు మురుగు నీటి మధ్యనే జీవనం సాగిస్తున్నారు. ఎగువ కాలనీల ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థపునీరంతా వచ్చి ఇక్కడ చేరుతోంది. దీనికితోడు వర్షపునీరు కూడా అదనం. మురుగునీరు ముందుకెళ్లే మార్గం లేకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో దోమలు, ఈగలు తాకిడి పెరిగాయి. అలాగే మురుగునీటిలో పందులు, కుక్కలు పొర్లుతున్నాయి. ఇక్కడే ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకును కూడా మురుగునీరు చుట్టేసింది. అయినా అధికారులకు చలనం లేదు. బీటీ రోడ్డు నిర్మాణ సమయంలో మురుగునీరు ముందుకెళ్లడానికి మార్గం ఏర్పాటుకు కొందరు వ్యతిరేకించడంతో సమస్య ఏర్పడింది. అప్పటి నుంచి ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. తరచూ శరీరంపై దద్దుర్లు, జ్వరం బారిన పడుతున్నారు.



కల్లపరిలో కంపు కొడుతున్న మురుగు



చిన్నారికి ఏర్పడిన దద్దుర్లు



సంపులో పేరుకపోయిన చెత్తచెదారం

పుస్తకావిష్కరణ



పుస్తకావిష్కరణ చేస్తున్న చైర్మన్ కేవీ సుబ్బారెడ్డి

కర్నూలు ఎడ్యుకేషన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం 'లీనియర్ ఆల్‌జిబ్రాస్ అండ్ కాల్కులస్ ఫర్ ఇంజనీరింగ్' అనే పుస్తకావిష్కరణను కళాశాల చైర్మన్ కేవీ సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ పుస్తకం ఇంజనీరింగ్ విద్యార్థుల్లో గణితంపై నమ్మకం, ఆసక్తి పెంపొందించి చదువులో రాణించడానికి కొత్త మార్గాన్ని చూపిస్తుందన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ విజయలక్ష్మి, డా.ఎం.హరికృష్ణ, డా.షరీఫ్, డా.బి.లక్ష్మన్న, జి.బాలకృష్ణమరాజు పాల్గొన్నారు.

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



రాజును సన్మానిస్తున్న సీపీఎం నాయకులు

కోడుమూరు, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): సీపీఎం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఎంపికైన కోడుమూరుకు చెందిన రాజును ఘనంగా సన్మానించారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో గురువారం రాజు మాట్లాడుతూ చేనేత వస్త్రాలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వలన చేనేత కార్మికులు మనుగడ కష్టంగా మారిందన్నారు. చేనేత ముడి సరుకులపై జీఎస్టీని పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుడికి ప్రభుత్వం ఏడాదికి రూ.35వేలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సీపీఎం, సీఐటీయూ నాయకులు గఫూర్‌మియా, వీరన్న, లక్ష్మన్న, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న కృష్ణారెడ్డి

కోడుమూరు, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): స్థానిక హైస్కూల్ మైదానంలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాలుర ఆటల పోటీలు గురువారం ప్రారంభించారు. అండర్ 14 అండ్ 17 ఆటల పోటీల్లో భాగంగా వాలీబాల్, కబడ్డీ, కోకో, చదరంగం, షటిల్ బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ పోటీలను పాఠశాల స్థలదాత కుటుంబం సభ్యుడు జి.కృష్ణారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచంద్రుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు సరేంద్ర, రఫీక్, రసూల్, చంద్రికరాజు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బధిరుల దినోత్సవం

కోడుమూరు, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అంతర్జాతీయ బధిరుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ బధిరుల సాధనలను ప్రదర్శించడానికి వాళ్ల హక్కులు, సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి ప్రతి ఒక్కరూ దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జీఎస్టీపై అవగాహన సదస్సు



జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ గౌస్ మహమ్మద్, బ్యాంకు సిబ్బంది

కర్నూలు కల్చరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆదేశాల మేరకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఆధ్వర్యంలో జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం మౌర్య ఇన్‌లోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ సదస్సులో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ గౌస్ మహమ్మద్, ఇన్స్యూరెన్స్ అధికారి నరసింహ, బ్యాంకు సిబ్బంది జీఎస్టీ వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించారు. జీఎస్టీ ద్వారా ప్రజలకు జరిగే మేలును ప్లకార్డుల ద్వారా ప్రదర్శన చేశారు.



మాట్లాడుతున్న డాక్టర్ వినీషారెడ్డి

కర్నూలు హాస్పిటల్: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కొత్తగా ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆదా, భద్రత వస్తుందని, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.వినూషా రెడ్డి అన్నారు. గురువారం నగరంలోని ప్రకాష్‌నగర్‌లో ఉన్న వీఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆమె జీఎస్టీ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

● దేశంలోని ప్రజల జీవన సౌలభ్యం ఆర్థిక పరిపుష్టి కోసం కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0ని అమలులోకి తెచ్చిందని అడిషినల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డా.కే.చిట్టినరసమ్మ అన్నారు. జీఎస్టీ 2.0 అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సాయి సుధీర్, డా.మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

● జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గురువారం కర్నూలు జీజీహెచ్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం ధన్వంతరీ హాలులో సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సీఎస్ఆర్ఎంవో డా.వెంకటరమణ డిప్యూటీ సీఎస్ఆర్ఎంవో డా.పద్మజ, అడ్మినిస్ట్రేటర్ పి.సింధు సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఎస్పీ సావిత్రిబాయి పాల్గొన్నారు.

● కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణ వల్ల మందుల ధరలు తగ్గించడం జరిగిందని కర్నూలు ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎం.సత్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం కంటి ఆసుపత్రిలో జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు.



గూడూరులో మాట్లాడుతున్న వైద్యులు

గూడూరు: సూపర్ జీఎస్టీ ప్రయోజనాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ప్రత్యూష అన్నారు. గురువారం గూడూరు పీహెచ్‌సీలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ వలన కలుగు ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో శాంత కుమారి, డీప్యూటీ హెచ్ఈవో కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రధాని సభకు మెప్మా సభ్యులు తరలిరండి



మాట్లాడుతున్న మెప్మా పీడీ శ్రీనివాసులు

కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్రమోడీ బహిరంగ సభకు మెప్మా సభ్యులు తరలిరావాలని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు అన్నారు. గురువారం నగర పాలక సమావేశ భవనంలో మెప్మా ఆర్‌పీలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 16న నంద్యాల రోడ్డులోని రాగమయూరి మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభకు ఎప్మా గ్రూప్ మహిళలను విస్తృతంగా సమీకరించాలని ఆదేశించారు. సమావేశంలో టెక్నికల్ ఎక్స్‌పర్ట్ మురళి, మెప్మా సిటి మిషన్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి, టీఎంసీలు సుధాకర్, భారతి, సీఓలు, ఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

కల్లూరు, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): నగరంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ నగర సమాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో 97,107,108 వార్డు సచివాలయాల ముందు ధర్నా నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ సదాశివనగర్, ఎన్టీఆర్‌కాలనీలోని అర్హులైన లబ్ధిదారులకు 2 సెంట్ల ఇంటిస్థలం కేటాయించాలన్నారు. అనంతరం సచివాలయ కార్యదర్శులకు వినతిపత్రం అందించారు.

పెద్దపాడులో సమస్యలు పరిష్కరించాలి

కల్లూరు, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): 36వ వార్డు పెద్దపాడులో సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎం వార్డు కార్యదర్శి గోపి డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం బృందం ఆధ్వర్యంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈమేరకు బీరప్పగుడి సమీపంలో బాలికల ఎస్సీ స్కూల్ వద్ద మ్యాన్‌హోల్ ఏర్పాటు చేయాలని, ఎస్సీ కాలనీ ఎంపీపీ స్కూల్లో వరద నీరు చేరి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వార్డు సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.

నీటి కుంటలు రైతులకు ఉపయోగం

సి.బెళగల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): నీటి కుంటల వల్ల రైతులకు ఎంతో ఉపయోగకరమని ఎంపీడీవో రాణెమ్మ అన్నారు. గురువారం రైతులతో ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి పథకంలో మంజూరైన నీటి కుంటలు తవ్వుకోవడం వల్ల వర్షపునీరు చేరి భూగర్భజలాలు పెరిగాయన్నారు. అలాగే పంట పొలాలకు నీటిని వాడుకోవచ్చునని అన్నారు.

చెక్‌పోస్టులు ఏర్పాటు

● పలు లాడ్జిల్లో తనిఖీలు



వాహనదారుల రికార్డులను పరిశీలిస్తున్న పోలీసులు

కర్నూలు క్రైం, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూలు జిల్లా పర్యటన సందర్భంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. పలు కూడళ్ల, ప్రధాన మార్గాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలో పుల్లూరు టోల్ గేటు, నంద్యాల చెక్‌పోస్టు సమీపంలో, త్రీటౌన్ పోలీస్ స్టేసన్ పరిధిలో చెక్‌పోస్టు వద్ద నాలుగో పట్టన పోలీస్ స్టేషన్ పరిధిలో ఉల్చాల జంక్షన్, గుత్తి పెట్రోల్ బంకు, ఓర్వకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో నన్నూరు టోల్‌గేటు వద్ద చెక్‌పాయింట్లు ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతాల్లో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేశారు. అలాగే నగరంలోని పలు లాడ్జిలు, ప్రధాన కూడళ్లలో స్పెషల్ పార్టీ పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. ప్రధాని పర్యటించే ప్రాంతాల్లో నిరంతర నిఘా ఏర్పాటు చేశారు.

హుండీ చోరీకి యత్నం

కర్నూలు క్రైం, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓదేవాలయంలో బంగారుపేటకు చెందిన ఓ మైనర్ బాలుడు హుండీ చోరీ యత్నం చేశాడు. స్థానికులు గుర్తించి ఆ బాలుడుని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

బిందు సేద్యంతో అధిక లాభాలు

సి.బెళగల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): బిందు సేద్యంతో అధిక లాభాలు అని అనంతపురం ఉద్యానవన శాఖాధికారులు రామిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పోలకల్లు, సంగాల, బ్రాహ్మణదొడ్డి గ్రామాల్లో రైతులు పెంచుతున్న పండ్లతోటలు బొప్పాయి, మునగ, శీను, దానిమ్మ, మామిడి, కొబ్బరితోటలను పరిశీలించారు. కోడుమూరు ఉద్యానవనశాఖ అధికారి మదన్‌మొహన్, అనిఫ్, ఏవోలు, రైతులు ఉన్నారు.

మైనార్టీ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు

కర్నూలు కలెక్టరేట్, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం నర్సింగ్ పూర్తి చేసిన మైనార్టీ విద్యార్థులు 21 నుంచి 40 సంవత్సరాలు వయసు కలవారు ఖతార్ దోహ దేవాలలో హోం కేర్ నర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఎన్.పర్వీన్ గురువారం తెలిపారు.

అన్యాయంగా ఉద్యోగాన్ని తొలగించారు..

కర్నూలు హాస్పిటల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మెడికల్ కాలేజీలోని రాజ్‌విహార్ మెన్స్ హాస్పిటల్‌లో గత ఏడేళ్ల నుంచి శానిటేషన్ సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న తనను విద్యార్హత డిగ్రీ లేదని అన్యాయంగా తొలగించాలని బాధితుడు నాగరాజు కుటుంబ సభ్యులతో కలిసి పద్మావతి శానిటేషన్ ఏజెన్సీ కార్యాలయం ఎదుట గురువారం ఆందోళనకు దిగారు. ప్రకాశం జిల్లా మార్కాపురం నుంచి బతుకుతెరువు కోసం వచ్చిన తనను ఏ మాత్రం కారణం లేకుండా గురువారం నుంచి విధుల నుంచి ఏజెన్సీ ప్రతినిధులు తొలగించారన్నారు. ఈ విషయాన్ని కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు.

దుర్గమ్మా.. ఇదేమి కష్టం..!

● అమ్మవారికి..అవమానం..
● పూర్తిగా నీటిలో మునగని అమ్మవారి విగ్రహాలు
● అధికారుల నిర్లక్ష్యం...



నది పారుతున్నా మునగని విగ్రహాలు



విగ్రహాల పక్కనే బట్టలను ఉతుకుతున్న రజకులు



నదిఒడ్డునే పాడేసిన విగ్రహాలు

నగరంలో గత వారం సంకల్‌బాగ్ వద్ద తుంగభద్ర నదిలో దుర్గామాత విగ్రహాలను నిమజ్జనం చేశారు. తుంగభద్రలో నీరు పుష్కలంగా ఉంది. కొందరు చేసిన పనుల వల్ల సుమారు 20 నుంచి 30 దుర్గమ్మ విగ్రహాలు పూర్తిస్థాయిలో నీటిలో మునగలేదు. దీంతో వారం రోజులుగా అక్కడే దోబీ ఘాట్‌లో రజకులు బట్టలు ఉతుకుతున్నారు. దీంతో రజకులకు సంబంధించి బట్టలు ఉతికిన నీరంతా అమ్మవారి విగ్రహాలకు తాకుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విగ్రహాలు పూర్తిగా నీటమునిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. అలా చేయకుండా వదిలేయడంతో నదిపక్కనే కుప్పలుకుప్పలుగా పడ్డాయి. 11 రోజుల పాటు ఎంతో భక్తుల శ్రద్ధలతో పూజలు చేసిన అమ్మవారిని ఇలా అడ్డదిడ్డంగా పాడేయం ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

● కర్నూలు న్యూసిటీ

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పార్థసారథి

ఆదోని టౌన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ప్రజలకు వరం లాంటిదని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 30 మందికి రూ.17.76 లక్షల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలందరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఎక్కడ చికిత్స చేయించుకున్నా అందుకు సంబంధించిన కాగితాలు, బిల్లులు జాగ్రత్తగా తీసుకుని తన దగ్గరికి రావాలని అన్నారు.

పాఠ్య పుస్తకాలు పంపిణీ

పత్తికొండ టౌన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): పత్తికొండ మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాలను ఎంఈఓ రమేష్ హెచ్ఎంలకు గురువారం పంపిణీ చేశారు. స్థానిక గురుకుల పాఠశాలలో నిల్వ ఉంచిన పాఠ్య పుస్తకాలను ఎంఈవో రమేష్ ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులకు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తులసిరెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

వెల్దుర్తి, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలని రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్, పీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అయ్యన్న, ఏపీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగసురేంద్ర యాదవ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వెల్దుర్తి కేవీఆర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూర్య, మహి, రాజేశ్, సురేశ్, రాజు పాల్గొన్నారు.

బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ

ఆదోని టౌన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 19వ వార్డు మండిగిరి ప్రాంతంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం వార్డు టీడీపీ ఇన్‌చార్జి శ్రీనివాస్ ఆచారి బాలింతలకు పౌష్టిక ఆహార కిట్లను పంపిణీ చేశారు. అంగన్‌వాడీ సిబ్బంది కూడా అర్హులందరికీ వీటిని అందించాలని సూచించారు.

న్యాయవాదిని కఠినంగా శిక్షించాలి

ఆదోని అగ్రికల్చర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై దాడి చేసిన మతోన్మాద న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకుడు విజయ్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుదర్శన్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీజేపీ ఆర్ఎస్ఎస్ మతోన్మాదులను పెంచి పోషిస్తుందని ఆరోపించారు. నాయకులు కుమార స్వామి విజయ్ కుమార్ దస్తగిరి రంజిత్ గౌడ్ వంశీ భాస్కర్, శ్రీరాములు పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

మద్దికెర, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. అభివృద్ధిని చూసి ఓర్చుకోలేకపోతున్న వైసీపీ చేస్తున్న దుష్ట ప్రయత్నాలను తిప్పికొట్టి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి..' అని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఆర్‌బీకే కేంద్రంలో ప్రభుత్వం రాయితీ కింద మంజూరు చేసిన పప్పుశనగ విత్తనాలు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, అభివృద్ధికై రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ ప్రభుత్వం డబుల్ ఇంజన్ స్పీడుతో దూసుకెళ్తుందన్నారు. అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే ధ్యేయంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గుండాల్ నాయక్, ఎంపీడీవో కొండయ్య, విరాళ దాత పారా విశ్వనాథ్ (చిట్టెన), మాజీ జడ్పీటీసీ రాజన్న యాదవ్, ధనుంజయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు ఎస్.లక్ష్మినారాయణ, పొఫైటీ ఛైర్మన్ ఆనందు, ఏవో రవి, టీడీపీ నాయకులు పెరవలి రామాంజులు, ఆకుల వేణుగోపాల్, గడ్డం రామాంజులు, రమేష్, గొడుగు సతీష్ కుమార్ పాల్గొన్నారు.

మాటలతోనే ఎమ్మెల్యే కాలక్షేపం

ఆదోని అగ్రికల్చర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ అభివృద్ధిని మరిచి ఎమ్మెల్యే పార్థసారథి మాటలతోనే కాలక్షేపం చేస్తున్నారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మహేందర్ రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా వాగ్దానాలను కూడా సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. తమ అధినేత జగన్మోహన్ రెడ్డి సంక్షేమ సారథిని, ఆయన పెట్టిన సంక్షేమ పథకాలను ప్రభుత్వం కాపీ కొట్టిందని అన్నారు.

హంద్రీనీవాను విస్మరించిన పాలకులు

దేవనకొండ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): 2014 నుంచి హంద్రీనీవా ప్రాజెక్టును పాలకులు విస్మరించడం జరిగిందని రాయలసీమ సాగునీటి సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి అన్నారు. దేవనకొండ క్రాస్‌రోడ్డులోని ఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో సమావేశంలో మాట్లాడారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి 14 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటికి కనీసం లక్ష ఎకరాలకు కుడా నీరందని పరిస్థితి నెలకొందన్నారు. కన్వీనర్ శేషాద్రిరెడ్డి, పందికొన ఆయకట్టుసమితి కన్వీనర్ కాశీనాథ్‌రెడ్డి రామకృష్ణారెడ్డి, సుధాకర్, ఉన్నారు.

కడుపునొప్పి తాళలేక ఆత్మహత్య

ఆస్పరి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): కడుపునొప్పి తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన శేఖర్ అనే వ్యక్తి కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు సీఐ గంగాధర్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ములుగుందం గ్రామానికి చెందిన శేఖర్(30) గత కొన్ని నెలల నుంచి కడుపునొప్పి ఉండంతో తీవ్రంగా బాధపడేవాడు. బుధవారం ఇంట్లో పురుగుమందు తాగి ఆత్మహత్యకు యత్నించగా, వెంటనే గుర్తించిన కుటుంబ సభ్యులు ఆదోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నూలు ఆసుపత్రికి తరలించగా, గురువారం చికిత్స పొందుతూ మృతిచెందినట్లు సీఐ తెలిపారు. మృతుడి భార్య హరితమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. మృతుడికి ఒక కుమారుడు, ఒక కుమార్తె సంతానం కలరు.

'ప్రాధాన్యతను కోల్పోతున్న వీరశైవులు'

ఆదోని టౌన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : వీర శైవులు రాజకీయ ప్రాధాన్యతను కోల్పోతున్నారని కేవలం ఓటు బ్యాంక్‌గా ఉపయోగించుకోవడం ఎంతో బాధాకరమని వీరశైవ జంగమ హక్కుల పోరాట సమితి సభ్యులు మనోహర్, నాగరాజు గౌడ్, వీరశైవ గటిక వేదిక అధ్యక్షులు సుజాత శంకర్, ఆనంద్ స్వామి, జగదీష్ అన్నారు. గురువారం వీరు మాట్లాడుతూ ఆదోని పట్టణంలో ఉన్న అతి పెద్ద మార్కెట్ యార్డు లో వీరశైవులే అధిక సంఖ్యతో ఉండగా, పాలక మండలిలో మాత్రం ప్రాధాన్యత కల్పించలేదన్నారు. బీసీడీగా ఉన్న తమను ఓబీసీలో చేర్చాలని చాలా కాలంగా కోరుతున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వంలో నెరవేరుతుందని ఆశిస్తున్నామని అన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

ఆదోని రూరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఆదోని మండలం పెద్దపెండేకల్లుకు చెందిన ఉప్పర ఈరమ్మ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈనెల 3వ తేదిన గ్యాస్ లీకై ఈరమ్మ నివసిస్తున్న గృహం కుప్పకూలడంతోపాటు మృతురాలి ఈరమ్మ, మనవడు శ్రీకాంత్‌లు తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం వీరిని కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కోలుకోలేక ఈరమ్మ గురువారం మృతి చెందగా, శ్రీకాంత్ పరిస్థితి విషమంగా ఉందని తాలుక ఎస్.ఐ రామాంజనేయులు తెలిపారు.

ఉల్లి రైతులను ఆదుకోవాలి

మద్దికెర, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉల్లి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని మండల సీపీఐ కార్యదర్శి నాగరాజు కోరారు. గురువారం వ్యవసాయ శాఖ అధికారి రవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిట్టుబాటు ధర లేక ఉల్లి పంటను దున్నేస్తున్నారని తెలిపారు. ప్రత్యామ్నాయన పంటలు వేసుకున్న రైతులకు, ఉచితంగా ఇవ్వాలన్నారు. ప్రభుత్వం హెక్టారుకు రూ.50వేలు ప్రకటించిందని, అలా కాకుండా రూ.లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రతి రైతుకూ పప్పుశనగ అందిస్తాం

తుగ్గలి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రతి రైతుకు సబ్సిడీ కింద పప్పుశనగ విత్తనాలు అందిస్తామని ఏవో సురేష్ యాదవ్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన తుగ్గలిలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పప్పుశనగ విత్తనాలను అవసరమైన ప్రతి 2వేల క్వింటాళ్ల అవసరం ఉందని నివేదికలు పంపగా.. వేయి క్వింటాళ్ల మంజూరయ్యాయన్నారు. పప్పుశనగ సాగు చేసే రైతులకు ఆయా ఆర్‌బీకే సెంటర్లలో అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

టీడీపీ బలోపేతం కోసం కృషి చేయాలి



ఆలూరులో టీడీపీ ఇన్‌చార్జిని సన్మానిస్తున్న సునంద పటేల్ యాదవ్, నాయకులు

ఆలూరు రూరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో టీడీపీ పార్టీ బలోపేతం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ అన్నారు. గురువారం సాయంత్రం మొలగవల్లి ఎంపీటీసీ సునంద పటేల్ యాదవ్ ఆధ్వర్యంలో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన వైకుంఠం జ్యోతి శివప్రసాద్‌ను టీడీపీ నాయకులు, కార్యకర్తలు శాలువా, గజమాల వేసి సన్మానించారు. . ఆలూరు నియోజకవర్గంలో వర్గ విబేధాలకు తావు లేకుండా పార్టీలో కష్టపడిన ప్రతి టీడీపీ కార్యకర్తకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ అశోక్‌యాదవ్, టీడీపీ మాజీ జిల్లా కార్యదర్శి మోక మల్లయ్య, టీడీపీ సీనియర్ నాయకులు మాణిక్యరెడ్డి, ।రామ్, జయరాం, జలంధర్, ఐకాంత్‌యాదవ్, ఉసేని పాల్గొన్నారు.

సభ్యత్వ కార్డుతో కార్యకర్తలకు గుర్తింపు: టీడీపీ సభ్యత్వ కార్డులతో కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుందని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ అన్నారు. టీడీపీ కార్యకర్తలకు సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు.

రుణాలు చెల్లించకపోతే కొత్త రుణాలు అందవు

తుగ్గలి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): పాత రుణాలు చెల్లిస్తేనే కొత్త రుణాలు అందుతాయని, అప్పుడే సొసైటీలు అభివృద్ధి చెందుతాయని సింగిల్ విండో అధ్యక్షుడు అప్పా వేణుగోపాల్, సీఈవో గిడ్డయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని జొన్నగిరి సొసైటీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ సొసైటీలో రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణాలు చెల్లించాలని, వారిఇళ్లకు వెళ్లి నగదు చెల్లించాలని, లేకపోతే కనీసం వడ్డీలైనా చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని తెలియజేశామన్నారు. రైతులు నిర్లక్ష్యం చేస్తే వారి రుణాలన్నీ మొండి బకాయిల కింద వెళ్లి సొసైటీల్లో, బ్యాంకుల్లోనూ రుణాలు అందవన్నారు.

జీఎస్టీ తగ్గింపు పేదలకు ఎంతో మేలు

మద్దికెర, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి):కేంద్ర ప్రభుత్వం ప్రజలు వాడే మాత్రలపై జీఎస్టీ తగ్గింపు ఎంతో మేలు జరుగుతుందని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి అక్బర్ బాషా, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మెయిన్‌బజారులో సూపర్ జీఎస్టీ - సూపర్ సిక్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది అంజలి, మంజుల, లక్ష్మి ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు

దేవనకొండ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధ్యమని జిల్లా అధికారులు రాజేశ్వరం లక్ష్మయ్య, బుజ్జేశ్వరయ్య అన్నారు. మండలంలోని ఈదులదేవరబండ సమీపంలో బాబురావు వ్యవసాయ క్షేత్రంలో రెండు ఎకరాలలో ఏటీఎం మోడల్ ప్యాడి పంటను పండించనున్నట్లు తెలిపారు. సుధాకర్, రంగస్వామి, వీరశేఖర్, సురేంద్ర, నరేంద్ర తదితరులు ఉన్నారు.

'ట్రస్టుకు చెడ్డపేరు తెచ్చే ప్రయత్నాలు'

ఆదోని, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): కౌతాళం మండలం ఉరుకుందలో ఉన్న లక్ష్మీ నరసింహ సేవా సంఘం ట్రస్టుపై నిందలు వేస్తూ చెడ్డపేరు తెచ్చే ప్రయత్నాలు మానుకోవాలని లక్ష్మీ నరసింహ సేవా సంఘం ట్రసు అధ్యక్షుడు టీజీ శివరాజు, కార్యదర్శి మారుతీరావులు హితవు పలికారు. గురువారం స్థానిక వాసవీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 1976లో 2.97 ఎకరాలు అప్పటి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు తిమ్మయ్యశెట్టి కొనుగోలు చేశారని గుర్తు చేశారు. ట్రస్ట్ పేరుపై ఉండడంతో ప్రతి ఏడాది ఆడిట్ చేయడంతో పాటు ఖర్చులు, జమలు సరి చూస్తున్నామన్నారు. కొందరు రాజకీయ నాయకులు వెనక ఉండి టీజీ వెంకటేష్, ఆయన తనయుడు టీజీ భరత్‌పై అపనిందలు వేయడంతో పాటు ఆ పొలం అంతా ఉరుకుంద ఈరన్న స్వామిదని తపడు ఆరోపణ చేయడం, సొంత పత్రికలో డబ్బా కొట్టుకోవడం లాంటివి చేయడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో ట్రస్టు నాయకులు యాదగిరి ఈరన్నశెట్టి, మల్లికార్జునరెడ్డి, శ్రీనివాసులు, అశ్వత్థామ, సుబ్రహ్మణ్యం, సిద్ధన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని సభ విజయవంతం చేయాలి

దేవనకొండ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 16న ఓర్వకల్లు వద్ద నన్నూరులో నిర్వహించే భారీ బహిరంగ సభకు మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో జ్యోతి అన్నారు. పొదుపుసంఘాల సభ్యులను సభకు అధికంగా తరలించాలని కోరారు. వెలుగు సీసీలు ఎల్‌సీ ముర్తుజా, కర్రెన్న, స్వామన్న, మస్తాన్, రంగడు, మధుసుధన్, ఎంఎస్‌ఏ శివ, తదితరులు పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

ఆదోని టౌన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సాధించిన ఎస్సీ వర్గీకరణతోనే మెగా డీఎస్సీలో 1633 మంది మాదిగలకు ఉపాధ్యాయ ఉద్యోగాల లభించాయని మైత్రి కాంత రాజు అన్నారు. ఈనెల 12న నంద్యాలలో జరిగే మందకృష్ణ మాదిగ యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఉలీంద్ర వెంకటేష్, వీరేష్ పాల్గొన్నారు.

పీఏసీ సమావేశానికి ఎమ్మెల్యే హాజరు



తిరుపతిలో జరిగిన ప్రజాపద్దుల కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి

ఎమ్మిగనూరు, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుడిగా ఉన్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి గురువారం తిరుపతిలోని పద్మావతి అతిథి గృహంలో జరిగిన ప్రజాపద్దుల కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన లెక్కలపై ఆడిట్ నిర్వహించారు. 2017-18, 2018-19కి సంబంధించి సిఫారస్సులపై తీసుకున్న చర్యలను సమీక్షించారు. భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండ

● టీడీపీ మంత్రాలయం ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి



చెక్కులను పంపిణీ చేస్తున్న రాఘవేంద్రరెడ్డి, టీడీపీ నాయకులు

మంత్రాలయం, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యం బాగాలేక పోయి సొంత డబ్బులతో చికిత్సలు చేయించుకున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి అన్నారు. మండలంలోని మాధవరంలోని తన నివాసంలో గురువారం మంచాల కేడీసీసీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేశ్, మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, ఎల్లెల్సీ కాలువ అధ్యక్షుడు మాలపల్లి చంద్ర, టీడీపీ మండల కన్వీనర్ ఎస్ఎం గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. నాలుగు మండలాల్లోని 40 మందికి మజూరైన రూ.13,76,872 చెక్కులను పంపిణీ చేశారు. రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకవైపు సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టించేందుకు చంద్రబాబు అహర్నిశలు కృషిచేస్తున్నారని అన్నారు. టీడీపీ నాయకులు, మాజీ సర్పంచ్ రఘునాథరెడ్డి, రాకేశ్ రెడ్డి, రాజారెడ్డి, అడ్వకేట్ విజయ్‌కుమార్, జనసేన మండల నాయకులు యేసేపు, టీబీ డ్యాం బోర్డు చైర్మన్ టిప్పు సుల్తాన్, అడివప్పగౌడు, వెంకటపతిరాజు, రాఘవేంద్ర, శివ, పోలి వీరేష్, ఉసేని, రామకృష్ణ, వంశీ, గోపాల్, రాగన్న, విష్ణువర్ధన్, నాగరాజు, రామయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ప్రజలు

ఎమ్మిగనూరు టౌన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): కాలనీలో సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ ప్రాతినిధ్యం వహిస్తున్న 27వ వార్డులోని తిరుమల నగర్ వాసులు డిమాండ్ చేశారు. తిరుమల నగర్ వాసులు గురువారం మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. కాలనీ వాసులు మాట్లాడుతూ బుధవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి కాలనీ జల దిగ్బంధం కావడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డు కౌన్సిలర్ రఘు మున్సిపల్ చైర్మన్ అయినప్పటికీ తమ వార్డులో కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు వచ్చి ఒక్కసారి తమ సమస్యలు చూడాలని అన్నారు.

ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్

మంత్రాలయం, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం పోలీసు స్టేషన్‌లో గురువారం రాత్రి వివిధ గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. మంత్రాలయంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శివాంజల్ హెచ్చరించారు. అదేవిధంగా సోడా తోపుడు బండ్లను సీజ్ చేసి పోలీసుస్టేషన్‌లో ఉంచారు. గురువారం, శని, ఆదివారాల్లో ఆటోలు వల్ల ట్రాఫిక్ జామ్ అవుతోందని అన్నారు. పరిమితి మించి భక్తులను ఎక్కించుకొనే ఆటోలపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

పారిశుధ్య కార్మికులకు అండగా ఉంటాం

గోనెగండ్ల, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): గ్రామా పంచాయతీలలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఎల్లవేళల అండగా ఉంటామని గ్రామ మేజర్ సర్పంచ్ హేమావతి, కార్యదర్శి సతీష్, అన్నారు. గురువారం గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న 18 మందికి నూనె, సబ్బులు, యూనిఫామ్ లను అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ తడి చెత్త, పొడిచెత్తలను సేకరించి కంపోస్టు ఎరువులను తయారు చేయడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర చెప్పుకోదగినదన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది శానిటరీ ఇన్‌స్పెక్టర్ మలాంగ్, సుభాన్, అనిల్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేద్దాం

నందవరం, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేద్దామని ఏఎస్ఐ నటరాజ్ సూచించారు. మండలంలోని ముగతి దగ్గర గురువారం వాహనదారులతో మాట్లాడారు. వాహనదారులు అతి వేగాన్ని తగ్గించుకుని నిదానంగా వెళ్లాలని సూచించారు. అతి వేగం వల్ల ప్రమాదాలు జరుగుతాయని అవగాహన కల్పించారు. అలాగే దాదాపు 40 మందికి శక్తి యాప్ గురించి వివరించారు. సైబర్ నేరాల నివారణ గురించి తెలియజేశారు. పోలీసు నాగరాజు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ కృషి అభినందనీయం

ఎమ్మిగనూరు టౌన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యువల్ కావడంలో ప్రభుత్వ కృషి అభినందనీయమని టీడీపీ నాయకుడు కదిరికోట ఆదెన్న అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యువల్ కాకపోవడంతో పేదలకు సేవలు ఆగిపోవడంతో రాయలసీమ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో తమ వాణిని వినిపించి ముఖ్యమంత్రి చంద్ర బాబు, మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారన్నారు. కూటమి ప్రభుత్వం వేగంగా స్పందించి, కేంద్రం సానుకూలంగా స్పందించడం హర్షణీయమన్నారు.

దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకం

ఎమ్మిగనూరు, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): భారతదేశంలో 51 శాతం ఉన్న యువత దేశనిర్మాణంలో కీలకపాత్ర పోషించాలని రావూస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇర్ఫాన్ అన్నారు. గురువారం పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో మైభారత్.. మేరా యువభారత్ ఆధ్వర్యంలో క్లస్టర్ లెవెల్ స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహించారు. స్పోర్ట్ మీట్‌ను కళాశాల ప్రిన్సిపాల్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ నాగేశ్, పీడీ ధనుంజయ, గోవిందు, కళాశాల సిబ్బంది వీరేశ్, పాల్, సంపత్, గోరంట్ల, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

దంచి కొట్టిన వర్షం

● ఎమ్మిగనూరులో లోతట్టు కాలనీల్లో చేరిన వర్షపు నీరు
● ఇబ్బందులు పడ్డ ప్రజలు



తిరుమల నగర్‌లో ఇళ్ల మధ్య నిలిచిన వర్షపు నీరు



శిల్పా కాలనీలో ఇళ్ల ముందు ఆగిన నీరు

ఎమ్మిగనూరు, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): పట్టణంలో బుధవారం రాత్రి వర్షం దంచి కొట్టింది. గంటకు పైగా వర్షం కురవటంతో పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న లోతట్టు కాలనీలు జలమయమయ్యాయి. అంతేగాక ఆదోని రోడ్డు-మిలిటరీ కాలనీకి వెళ్లే రహదరి మధ్యనున్న తిరుమల నగర్ జలదిగ్బంధంలో చేరింది. దీంతో లోతట్టు కాలనీవాసులతో పాటు తిరుమల నగర్ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. 39.2 ఎంఎం వర్షపాతం నమోదయ్యింది. పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న వంకలు, డ్రైనేజీ కాలువలు పొంగి పొర్లి రోడ్లపై మురుగు నీరు ప్రవహించాయి. ప్రధాన రహదారుల్లో గుంతల్లో నీరు నిలిచాయి. కలుగొట్ల రోడ్డులో ఉన్న వంక వంతెన ఎక్కి ప్రవహించింది. అలాగే శివన్న నగర్, న్యూ ఎస్సీకాలనీ, చంద్రయ్య కొట్టాల, మునెప్ప నగర్, రాధాకృష్ణ కాలనీ, పంపన్న గౌడ్, రాఘవేంద్రకాలనీ, లక్ష్మణ్ టాకీస్, వెంకటసాయి ఆలయం, భీమన్న కాలనీతో పాటు ఆదోని, మంత్రాయలం రోడ్డులోని పెట్రో బంకుల్లో వర్ష నీరు భారీగా చేరటంతో ప్రజలు, పెట్రో బంకు నిర్వాహకులు ఇబ్బందులు పడ్డారు. అలాగే చేనేతలు అధికంగా నివసిస్తున్న శివన్న నగర్, ముగతి పేటలోని చేనేతల ఇళ్లలో ఉన్న మగ్గాల గుంతల్లోకి వర్షం నీరు చేరాయి. శివారు కాలనీల్లో అధికంగా మట్టిరోడ్లు ఉండటంతో కాలనీలలో నుంచి ప్రధాన రహదారికి రావటానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శివారు ప్రాంతాల్లో ఉన్న వంకలను ఆక్రమించి వెంచర్లు వేయటంతోనే నేడు ఈ సమస్య ఏర్పడిందని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికాలు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

డ్రగ్స్‌తో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు



డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి వివరిస్తున్న సెట్కూరు సీఈవో

కౌతాళం, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు డ్రగ్స్ జోలికి వెళ్లి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, డ్రగ్స్‌కు దూరంగా ఉండి సంతోషకరమైన జీవితాలను గడుపుదామని కర్నూలు సెట్కూరు సీఈవో వేణుగోపాల్ పిలుపునిచ్చారు. కౌతాళం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు మత్తు పదార్థాల వ్యసనం-పర్యవసనాలు, సైబర్ క్రైమ్ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సెట్కూర్ సీఈవో మాట్లాడుతూ నేటి సమాజం ఎదుర్కొంటున్న సమస్యలలో డ్రగ్స్ ఒకటని దీనివల్ల యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ విక్రయిస్తే 1972కు సమాచారం అందించాలన్నారు. అనంతరం కౌతాళం ఏఎస్ఐ రమణా రెడ్డి మాట్లాడుతూ సైబర్ మోసాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సెల్‌ఫోన్లలకు సైబర్ మోసగాళ్ళు ఎస్ఎంఎస్ ద్వార లింక్‌లను పంపుతూ మోసాలు చేస్తుంటారని, కొత్త నెంబర్ల నుంచి సైబర్ మోసగాళ్లు ఫోన్ చేస్తే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ముఖ్యంగా డ్రంకెన్ డ్రైవ్‌పై ఉక్కుపాదం మోపుతున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డేవిడ్, సెట్కూర్ పర్యవేక్షకుడు శ్యాం బాబు, హెడ్ కానిస్టేబుల్ సోమ్లు నాయక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

చంద్రబాబువి మోసపూరిత మాటలు



మాచాపురంలో పోస్టరును ప్రదర్శిస్తున్న బుట్టా రేణుకా

నందవరం, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబువి మోసపూరితమైన మాటలని, ప్రజలను మభ్యపెట్టి గతంలో ఓట్లు వేయించుకున్నారని మాజీ ఎంపీ, వైసీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జి బుట్టా రేణుకా అన్నారు. మండలంలోని మాచాపురం గ్రామంలో గురువారం 'బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ' కార్యక్రమం బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముగతి విరుపాక్షిరెడ్డి, గ్రామ సర్పంచ్ రామకోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బుట్టా రేణుక మాట్లాడుతూ అకాల వర్షాలవల్ల లక్షలాది మంది రైతులు పంటలు నష్టపోయారని, అయితే ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. కార్యక్రమంలో బుట్టా నీలకంఠ, కేఆర్ మురహరిరెడ్డి, మాజీ సర్పంచ్ రామకోటేశ్వరరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నరహరిరెడ్డి, సంపత్‌గౌడు, రమేశప్ప గౌడ, ఎల్లా గౌడు, చాంద్, సత్యన్న, గాలెన్న, కిష్టప్ప పాల్గొన్నారు.

'అవాస్తవాలు మాట్లాడడం మానుకోవాలి'



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

గోనెగండ్ల, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బుట్టా రేణుక అవాస్తవాలు మాట్లాడటం, ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని టీడీపీ మండల కన్వీనర్ తిరుపతయ్య నాయుడు, ప్రధాన కార్యదర్శి రమణచౌదరి, హెచ్.కైరవాడి సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి అన్నారు. టీడీపీ నాయకులు గురువారం పెద్దమరివీడు గ్రామంలో పర్యటించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బుధవారం పెద్దమరివీడు గ్రామంలో వైసీపీ నాయకురాలు బుట్టా రేణుక పర్యటించి ప్రజలకు తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు చేశారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు జరుపుతున్న ప్రభుత్వంపై బుట్టా రేణుక విమర్శలు చేయడం సరికాదన్నారు. టీడీపీ నాయకులు నజీర్‌సాహెబ్, రంగస్వామి నాయుడు, రఫీక్, రమేష్‌నాయుడు, రవి, రాజేష్ నాయుడు, ఈరన్నగౌడ్, సందీప్‌నాయుడు, అబ్దుల్లా, రాము, హోసన్న పాల్గొన్నారు.

రమణీయం.. స్వర్ణ పల్లకీ ఉత్సవం

మంత్రాలయం, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రుని స్వర్ణ పల్లకోత్సవం రమణీయంగా నిర్వహించారు. రాఘవేంద్రస్వామి మఠంలో గురువారం అశ్వయుజ తదియ శుభదినాన్ని పురస్కరించుకొని మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాఘవేంద్రస్వామి బృందావన ప్రతిమను స్వర్ణ పల్లకిలో అధిష్ఠించి రమణీయంగా ఊరేగించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాలు మధ్య శ్రీమఠం ప్రాంగణం చుట్టూ ఊరేగుతున్న దృశ్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం ఊంజల సేవ చేశారు. పీఠాధిపతి భక్తులకు ఫల,పుష్ప, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు రజిత గజవాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు.

● వేద పండితుల మంత్రోచ్ఛరణాలు, మంగళవాయిద్యాల మధ్య రాఘవ్రేంద స్వామి మూల బృందావనానికి బంగారు కవచం సమర్పణతో పాటు విశేష పుష్పాలంకరణ, మంచాలమ్మ దేవతకు విశేష పంచామృతాభిషేకం చేశారు. పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ఆధ్వర్యంలో మఠం పండితులు బృందావనానికి, గ్రామ దేవత మంచాలమ్మకు సుప్రభాతం, నిర్మల విసర్జనం, క్షీరాభిషేకం, తులసి అర్చన, విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. యాగశాలలో బెంగళూరుకు చెందిన నయనా నాగరాజు, రమణయ్య, సుధాకర్‌తో నిర్వహించిన దాసవాణి సాహిత్యం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.

● దక్షణాది రాష్ట్రాలైన ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. దీంతో మఠం ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది.

క్రీడలతో మానసికోల్లాసం



నందవరంలో పోటీలను ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు

నందవరం, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయని ఏపీ బీసీ కో- ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేటివ్ డైరెక్టర్ డీవీ రాముడు, టీడీపీ మండల కన్వీనర్ కాశీంవలీ, మండల సహకార సంఘం అధ్యక్షుడు ధర్మాపురం గోపాల్ అన్నారు. గురువారం నందవరం హైస్కూల్‌లో మండల స్థాయి ఆటల పోటీలు హెచ్ఎం రామకృష్ణమరాజు ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఎంఈవో గోవింద్ బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్ల, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసిన, శారీరక వికాసాన్ని ఇస్తాయని ఎంపీడీవో మణిమంజరి అన్నారు. గోనెగండ్లలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా క్రీడలను పోటీలను ఎంపీడీవో ప్రారంభించారు. ఈ పోటీలలో మండలంలోని పలు పాఠశాలల నుంచి అండర్ 14, అండర్ 17 క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపీడీవో మణిమంజరి, ఎంఈవో రామాంజినేయులు, నీలకంఠ, ఉన్నత పాఠశాల హెచ్ఎం నాగభూషణం, పీడీ జాకీర్‌హుస్సేన్, పలు పాఠశాలల పీఈటీ మాస్టర్లు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న నాయకులు

పెద్దకడబూరు, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): జీఎస్టీ-2.0 సంస్కరణల వల్ల దేశంలో సామాన్యులపై భారం తగ్గిందని చిన్నతుంబళం సింగ్ విండో చైర్మన్ నరసప్ప, టీడీపీ నాయకుడు వీరేశ్ గౌడ్ గురువారం చిన్నతుంబళం గ్రామంలో అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ఈ జీఎస్టీ వల్ల నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుతాయన్నారు. ఆరోగ్య సేవలు, బీమా సౌకర్యం తీసుకోవడం చాలా సులభం అవుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శివ, నారాయణ, నరసింహులు, హనుమంతు, చంద్ర , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన జీఎస్టీని అమలు చేయాలి

గోనెగండ్ల: ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన నూతన జీఎస్టీ ధరలను దుకాణాదారులు అమలు పరచాలని ఎంపీడీవో మణిమంజరి కోరారు. గురువారం ఆమె మాట్లాడుతూ గ్రామాలలో చాలామంది దుకాణాదారులు నూతన జీఎస్టీని అమలు చేయడం లేదని ఫిర్యాదులు వచ్చాయన్నారు.

పెట్టుబడి మట్టి పాలు

కోసిగి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): అధిక వర్షాలకు ఈ ఏడాది రైతులకు పెట్టిన పెట్టుబడి చేతికందకుండా మట్టిపాలైంది. ఇందులో భాగంగానే కోసిగికి చెందిన నాడిగేని కోసిగయ్య రైతు తన నాలుగెకరాల పొలంలో రూ.4లక్షల పెట్టుబడితో బొప్పాయి తోట సాగు చేశాడు. అధిక వర్షాల వల్ల తండి ఎక్కువై చెట్టుపొదల్లో నుంచి ఎర్రగా మారి పంటకు కుల్లు రావడంతో కాయ కూడా మోయదని తెలుసుకుని వైరస్ వల్ల పంట పూర్తిగా రోజురోజుకు ఆకులు రాలిపోతుండటంతో నాలుగెకరాల బొప్పాయి పంటను గురువారం రైతు నాడిగేని కోసిగయ్య ట్రాక్టర్ రోటావేటర్‌తో దున్నేశాడు. రూ.లక్షలు పెట్టుబడి మట్టిపాలయిందని ఆ యువ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. అంతకుముందు ఐదెకరాల్లో ఉల్లిని సాగు చేసి అధిక వర్షాల వల్ల దిగుబడి రాక.. గిట్టుబాటు ధర లేకపోవడంతో రూ.3లక్షల నష్టం వాటిల్లిందని, మొత్తంగా ఈ ఏడాది రూ.10 లక్షలు పైగానష్టం వచ్చిందని రైతు కోసిగయ్య కన్నీరై విలపించి ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.



కోసిగిలో బొప్పాయి తోటను దున్నేస్తున్న రైతు

శ్రీమఠానికి టేకు సింహాసనం



టేకు సింహాసనంపై కూర్చున్న పీఠాధిపతి, భక్తులు

మంత్రాలయం, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠానికి బెంగళూరుకు చెందిన రాఘవేంద్ర ఫైనాన్స్ కంపెనీ అధినేత రాఘవేంద్రశెట్టి టేకుతో తయారు చేసిన సింహాసనం విరాళంగా ఇచ్చినట్లు మఠం మేనేజర్లు ఎస్‌కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, సురేష్‌కోణాపూర్, శ్రీపతిఆచార్ తెలిపారు. గురువారం బెంగుళూరు నుంచి ప్రత్యేక వాహనంపై తీసుకొచ్చారు. కుటుంబ సమేతంగా రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని విరాళం ఇచ్చిన టేకు సింహాసనానికి శాంతిపూజలు, రాఘవేంద్రస్వామి రచించిన గ్రంథాలను అధిష్ఠించి పూజలు చేశారు. పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు సింహాసనంపై ఆసీనులై దాత రాఘవేంద్రశెట్టి, వారి కుటుంబ సభ్యులకు రాఘవేంద్ర స్వామి మెమెంటో, శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి, ప్రకాశ్ ఆచార్, ద్వారపాలక అనంతస్వామి, పవన్ ఆచార్, జేపీస్వామి, వాజేంద్రాచార్, డీఎం ఆనందరావు పాల్గొన్నారు.

ఉరుకుంద క్షేత్రానికి రూ.లక్ష విరాళం



భక్తులకు ప్రసాదాన్ని అందిస్తున్న ప్రధాన అర్చకుడు

కౌతాళం, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రం ఉరుకుంద ఈరన్న స్వామి క్షేత్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు గురువారం ఓ భక్తుడు రూ.లక్ష నగదును విరాళంగా అందజేసినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్, ఈవో వాణి తెలిపారు. గురువారం ఆమె విలేకరుల తో మాట్లాడుతూ దేవాలయంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర జోగులాంబ గద్వాల్ జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్‌కు చెందిన వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు రూ.1,00,116 నగదును ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆలయ కార్యాలయం నందు అందజేసినట్లు తెలిపారు. దాతలకు ఆలయ ఉప ప్రధాన అర్చకులు మహదేవప్ప స్వామి దాతలకు స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేయించి లడ్డూ ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఈరప్ప స్వామి ఉన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి

మంత్రాలయం, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): వీఆర్వోలు, సర్వేయర్లు నిర్లక్ష్యం వహించకుండా రైతులకు మెరుగైన సేవలు అందించాలని తహసీల్దారు రమాదేవి అన్నారు. గురువారం తన కార్యాలయంలో డిప్యూటీ తాహసీల్దారు జీకే గురురాజరావు, మండల సర్వేయర్ అశోక్, ఆర్ఐ జనార్దన్‌రావు, జయరామిరెడ్డి ఆధ్వర్యంలో వీఆర్వోలు, సర్వేయర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రీసర్వే, పౌరసరఫరాల దుకాణాలు, ఆన్‌లైన్ అడంగల్ వివిధ భూముల సమస్యలపై చర్చించారు. భూ తగాదాలపై వచ్చిన అర్జీలపై ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో వీఆర్వోలు భీమన్నగౌడు, భీముడు, ఆనంద్, ప్రభాకర్, రంగస్వామి పాల్గొన్నారు.

సీసీ రోడ్లు నిర్మించాలి



నిరసన తెలుపుతున్న ప్రజలు, సీఐటీయూ నాయకులు

గోనెగండ్ల, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): గోనెగండ్ల ఎస్సీ కాలనీలో మురుగునీరు ప్రవహిస్తున్న చోట సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మించాలని సీఐటీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు కరుణాకర్, నబీరసూల్, కాలనీవాసులు డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ నాయకులు కాలనీలో పర్యటించారు. మురుగు నిలిచి దోమలు వ్యాపించి రోగాలు ప్రబలుతున్నాయని చోట కాలనీవాసులతో కలిసి నిరసన తెలిపారు.

మెనూ పాటించాలి

కౌతాళం, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు హనుమేష్, మండల కార్యదర్శి సాయి వర్మ డిమాండ్ చేశారు. కౌతాళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం కల్పించకుండా నీళ్ల చారు, అన్నం మాత్రమే విద్యార్థులకు వడ్డిస్తూ విద్యార్థుల కడుపులు మాడుస్తున్నారని ఆరోపించారు. నాణ్యమైన ఆహారం అందించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కార్యవర్గ సభ్యులు గురు బసవరాజు తాలుకా సభ్యులు మహేష్, మంజునాథ, నాయకులు శివ, రవి ఉన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి

కౌతాళం, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామ సేవకులు తమ హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై పోరాటాలు చేసేందుకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈరన్న పిలుపునిచ్చారు. కౌతాళంలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం గ్రామ సేవకుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, మల్లయ్య హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గ్రామ సేవకుల సమస్యల పరిష్కారానికి అధికారంలోకి వచ్చే ప్రభుత్వాలు హామీలను విస్మరించి గ్రామ సేవకులు మోసం చేస్తున్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం గ్రామ సేవకులకు జీతాలు పెంచకపోగా వారి నుంచి అదనంగా రూ.30వేలు తిరిగి చెల్లించుకున్నదని గుర్తు చేశారు. గత ప్రభుత్వం గ్రామ సేవకులకు చేసిన మోసలను గుర్తు చేస్తూ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామ సేవకులకు జీతాలు పెంచుతామని చెప్పిన టీడీపీ ప్రభుత్వం 16నెలలు అయినా గ్రామ సేవకులకు ఇచ్చిన హామీలను విస్మరించందని తెలిపారు. హక్కుల సాధన కోసం ఈ నెల 13,14,15వ తేదీలలో విజయవాడలో దీక్షలు, ర్యాలీలు, బహిరంగ సభలను నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గ్రామ సేవకులు నాగరాజు, తాయప్ప, మారెప్ప, వీరేష్, ఈరన్న, జెట్టప్ప పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

మంత్రాలయం, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం మండలంలోని ఓ గ్రామంలో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి కూతురు అదృశ్యం అయినట్లు మాధవరం హెడ్‌కానిస్టేబుల్ వీరేష్ తెలిపారు. కోసిగి మండలానికి చెందిన ఓ వ్యక్తికి ఇక్కడి వచ్చి నివాసం ఉంటున్నారని తెలిపారు. ఆయన కూతురు వేరే ప్రాంతంలో చదువుతోంది. దసరా సెలవులకు ఊరికి వచ్చింది. అయితే ఈనెల 6వ తేదీన అవ్వాతాతల ఊరికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లింది. ఇప్పటి వరకు బాలిక ఆచూకీ లభ్యం కాలేదు. బాలిక తండ్రి గురువారం మాధవరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.